# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 33 ❖ Issue - 3 ❖ June 2026



OWN AN

# AWARD-WINNING FRANCHISE




With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

***Our Mission***

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

**Volume-33 Issue-3**
**June 2026**

*

***Associate Editor***
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



***President***
**Naren Kodali**
703-371-5029; president@tana.org

***Executive Vice President***
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

***Immediate Past President***
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

***Secretary***
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

***Treasurer***
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

***Joint Secretary***
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

***Joint Treasurer***
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

***Community Services Coordinator***
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

***Cultural Services Coordinator***
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

***Women Services Coordinator***
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

***Special Projects Coordinator***
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

***International Coordinator***
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

***Sports Coordinator***
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

***Health Services Coordinator***
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

***Benefits Coordinator***
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

***Media Coordinator***
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

***NRI Students Coordinator***
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org


***Social Welfare Coordinator***
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

***Youth Coordinator***
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

***Education Coordinator***
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

***Regional Coordinators***

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




**ముఖచిత్రం:** తెలుగు తేజానికి, శౌర్యానికి ప్రతీక రాణీ రుద్రమదేవి

**చిత్రం:** కీ.శే. కొండపల్లి శేషగిరిరావు


రైతులకు తానా సేవ
15





న్యూయార్క్‌లో వైభవంగా శ్రీనివాస కళ్యాణం
20

మిడ్ అట్లాంటిక్ బ్లడ్ డ్రైవ్
24





న్యూజెర్సీలో సిపిఆర్ ఏఇడి శిక్షణ
26

న్యూజెర్సీలో పికిల్‌బాల్ టోర్నమెంట్
30




## ఇంకా...


TANA Foundation Donation Form ... 06

సంపాదకీయం ... 07

TANA Executive Committee ... 08

TANA Board of Directors ... 10

TANA Foundation ... 11

తానా ఆధ్వర్యంలో మజ్జిగ, పళ్లరసాల పంపిణీ ... 18

చార్లెట్‌లో పికిల్‌బాల్ టోర్నమెంట్ ... 32

డా. నాగేంద్ర శ్రీనివాస్ ఎవరెస్ట్ మారథాన్ ... 36

వంశీ పాలమారిన జ్ఞాపకాలు
భారతీరాజా ... 38

కథ
బెంగ - సతీశ్ చందర్ ... 46

జ్ఞాపకాలు - నాన్న - నది
- ఎ. జగన్నాథ శర్మ ... 54

పుస్తక సమీక్ష: డోరేదార్
కొల్లూరి సోమ శంకర్ ... 56

శతజయంతి: జగ్గయ్య
డా॥ ఇండ్ల రామ సుబ్బారెడ్డి ... 58

సినిమా -
హీరోలే దర్శకులు... దర్శకులే హీరోలు!
- శ్రీ అట్లూరి & జలపతి ... 64


KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to foundation.chairman@tana.org***

# సంపాదకీయం

ఈ నెల ముఖచిత్రం మీదున్న పెయింటింగ్ వేసింది తెలుగునేల గర్వించదగిన ప్రముఖ చిత్రకారులు కీ.శే. కొండపల్లి శేషగిరిరావుగారు. కాకతీయ సామ్రాజ్ఞి రుద్రమదేవి అనగానే తెలుగువారి ఒళ్లు పులకిస్తుంది. ఆవిడ ధైర్యసాహసాలు, వీరోచిత యుద్ధగాథలు ఏడెనిమిది శతాబ్దాలుగా కీర్తింపబడుతూనే ఉన్నాయి. అటువంటి వీరవనిత చిత్రాన్ని కొండపల్లి శేషగిరి రావుగారు పెయింటింగ్‌గా వేయటం మన అదృష్టం. ఇది ప్రచురించుకోవడానికి అనుమతిని ఇచ్చిన వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

తెలుగునేల వర్షాల కోసం మోర ఎత్తి ఎదురుచూసినట్టే, తెలుగు సినిమా పరిశ్రమ విజయాల కోసం ఎదురుచూస్తోంది. గత ఆరు నెలలుగా ఒకటి రెండు మినహా ఏ సినిమా విజయం సాధించలేదు. అతి చిన్నదైన తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి ఎదగటం మనకు ఆనందమే కానీ రానురాను ఆ రంగం కునారిల్లిపోవడం కూడా బాధాకరమే. దీనికి అనేక కారణాలు. డబ్బులు వెదజల్లితే కలెక్షన్ల వర్షం కురుస్తుంది అనేది ఎల్లవేళలా సాధ్యం కాని విషయం. ఏ సినిమా ఎంత పెట్టుబడి పెట్టి తీశాము, ఎంత పెద్ద హీరోని పెట్టి తీశాము అనేదాని కంటే ఎంత మంచి కథతో, ఎంత నిజాయితీగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాగలుగుతున్నాము అనేది ముఖ్యం. ఇది తెలుగు చిత్రపరిశ్రమ ఎంత తొందరగా గమనిస్తే అంత మంచిది.

తెలుగు చలనచిత్ర రంగంలో కీ.శే. కొంగర జగ్గయ్యగారు విలక్షణమైన వ్యక్తి. గొప్ప నటుడే కాక, గొప్ప సాహిత్యాభిమాని, రచయిత, రాజకీయవేత్త కూడా. వారి గంభీర స్వరంతో ఆకాశవాణిలో వార్తలు చదువుతుంటే వినసొంపుగా ఉండేది. ఇది వారి శతజయంతి సంవత్సరం. వారికి నివాళిగా ప్రత్యేక కథనాన్ని ఈ సంచికలో ప్రచురిస్తున్నాం.

జులై 4న జరుపుకోబోతున్న అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Dr. Prasad Nalluri**
*Foundation Chairman*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*




**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS




**Sudheer Chand Narepalepu**
*New Jersey*




**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*



**Dr. Prasad Nalluri**
*Chairman*
*Ex-Officio Member*



**Bhakta Balla**
*Secretary, Ex-Officio*
*Member*



**Srinivasa Oruganti**
*Treasurer*
*Ex-Officio Member*

# TANA FOUNDATION 2025-2027


**Dr. Prasad Nalluri**
*Chairman*


**Bhakta Balla**
*Secretary*


**Srinivasa Oruganti**
*Treasurer*


**Naren Kodali**
*President (Ex-Officio)*


**Srinivasa Kukatla**
*Foundation Trustee*


**Raja Surapaneni**
*Foundation Trustee*


**Srinivas Yenduri**
*Foundation Trustee*


**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*


**Suresh Puttagunta**
*Foundation Trustee*


**Sridhar Gottipati**
*Foundation Trustee*


**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*


**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*


**Kiran Duggirala**
*Foundation Trustee*


**Trilok Kantheti**
*Foundation Trustee*


**Sateesh Kommana**
*Foundation Trustee*


**Tagore Mallineni**
*Foundation Trustee*


**Devendra R Lavu**
*Foundation Trustee*


**Satish Meka**
*Foundation Trustee*


**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...

చేనులో కలుపు పీకాలి...

పంటకు పట్టిన చీడను వదిలించాలి...

అకాల వర్షాలను తట్టుకోవాలి...

ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...

సమాజానికి ఆహారం పెట్టాలి...

తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ

కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న

రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.

రండి...

'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...

కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**

**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**

MASK | GLOVES, | GOGGLES | TORCH LIGHT | UMBRELLA

**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

PER EACH TARPAULIN: **$25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతులకు తానా సేవ ప్రశంసనీయం...




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షుడు నరేన్ కొడాలి, తానా ఈవీపీ శ్రీనివాస్ లావు నాయకత్వంలో గుడివాడ రైతులకు తానా ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో, ఎమ్మెల్యే రాము సహకారంతో రూ.25 లక్షల రూపాయల విలువైన సహాయాన్ని అందించారు. పి-4 కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు 700 టార్పలిన్లు,100 చార్జింగ్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. రైతు కోసం కార్యక్రమంలో భాగంగా, ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో, ఎమ్మెల్యే రాము సహకారంతో గుడివాడ నియోజకవర్గ రైతులకు స్ప్రేయర్లు, టార్పలిన్లు పంపిణీ కార్యక్రమం గుడివాడ మార్కెట్ యార్డ్‌లో ఘనంగా జరిగింది. రూ.25 లక్షల వ్యయంతో సమకూర్చిన 700 టార్పలిన్లు, 100 చార్జింగ్ స్ప్రేయర్లను వ్యవసాయశాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రైతులకు అందజేశారు. ముందుగా రైతులకు అందించే స్ప్రేయర్లు, టార్పలిన్లను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేశం మీద ప్రేమతో గొప్ప కార్యక్రమాలు చేసే సంస్థ తానా అని కొనియాడారు. రైతు కుటుంబంలో పుట్టి వేలాది మంది రైతులకు సహాయం అందిస్తున్న తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి గొప్ప వ్యక్తి అన్నారు. రైతన్నలకు మేలు చేసే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వరదల సమయంలో రైతులకు అండగా నిలిచామని, కాలువల అభివృద్ధి, డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు పనులు పెద్ద ఎత్తున చేసి రైతాంగ సుదీర్ఘ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. పనిచేసే ప్రభుత్వానికి, మనందరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ రైతు కోసం తానా కాన్సెప్ట్, పి.4లో








గుడివాడ శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము గారి
సహకారంతో

భాగంగా రైతులకు సహాయం చేయాలనే లక్ష్యంతో తానా తరపున రాజా, ఎమ్మెల్యే రాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటివరకు 3 నియోజకవర్గాల్లో రూ. 1.03 కోట్లతో సహాయ కార్యక్రమాలు చేశామని, ఎమ్మెల్యే రాము కృషి ఫలితంగా నేడు గుడివాడలో కార్యక్రమం చేసినట్లు చెప్పారు. ప్రతి రైతుకూ టార్పలిన్లు, స్ప్రేయర్లు అవసరమని, ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చేవి ఉచితంగా అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే రాముకు, దాతృత్వంతో అందిస్తున్న తానా ట్రెజరర్ రాజాకు కృతజ్ఞతలు చెప్పారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు, జనసేన పార్టీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు తోట చిన్నారి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ మజ్జాడ నాగరాజు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు వెనిగళ్ల నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, వలురుపల్లి వెంకటేశ్వరరావు, పులవర్తి దేవిడ్, అంజిరెడ్డి, పెద్ది వీరభద్రరావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, తోట వెంకటేశ్వరరావు, బుర్ర నాగేశ్వర రావు, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత, అమర్ బాబు, దేవేంద్రుడు, బొప్పన శివప్రసాద్, రాజు, వంశీకృష్ణ, తోకల క్రాంతి, పిల్ల సాల్మన్, తోట సాయి గంగరాజు, రెడ్డిఅప్పరావు, దరపురెడ్డి శేషు, పామర్తి సత్తిబాబు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





# తానా ఆధ్వర్యంలో మజ్జిగ, పళ్ల రసాల పంపిణీ







ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ కృష్ణప్రసాద్ సోంపల్లి సహకారంతో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం 16వ వార్డులో విశాఖపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ ఆధ్వర్యంలో కృష్ణా కళాశాల రహదారిలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాపరుద్ర మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి అందరికీ మజ్జిగ, పళ్ల రసాలను పంపిణీ చేశారు. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, తానా ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్ నల్లూరి, ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఎండూరి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం పట్ల అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాకినేని శ్రీనివాస్, మారుతి, ముగడ వాసు, ధనరెడ్డి, బుగత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Brilliant Springs

# Skills today

## Confidence tomorrow

**Learning at Brilliant Springs is interactive, engaging, and practical.**



### Focus

- Coding
- Mental Math
- Maths (School)
- Science

Small class sizes


**Big results!**

**Contact us today**

info@brilliantsprings.com

www.brilliantsprings.com

# న్యూయార్క్‌లో వైభవంగా శ్రీనివాస కళ్యాణం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి మార్గదర్శకత్వంలో, తానా న్యూయార్క్ టీమ్ ఆధ్వర్యంలో జూన్ 6, 2026 శనివారం హిక్స్‌విల్లేలోని అసామై హిందూ టెంపుల్‌లో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం విశేష భక్త జన సందోహంతో అత్యంత వైభవంగా జరిగిదని తానా న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు, ఈవెంట్ కోఆర్డినేటర్ ప్రసాద్ కోయి, సుచరిత అనంతనేని, రజిత కల్లూరి తెలిపారు.

ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సుమారు 500 మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో సాగింది.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో, ప్రముఖ ఆగమ పండితులు శ్రీ వెంకటాచార్యులు (పిట్స్‌బర్గ్ హెడ్ ప్రీస్ట్), ప్రముఖ వేద పండితులు శ్రీ హనుమంతరావు గార్ల ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సంప్రదాయ విధానంలో ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించ బడింది.

ఈ కార్యక్రమానికి తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి, కోశాధికారి రాజా కసుకుర్తి, మిడ్–అట్లాంటిక్ రీజినల్ కోఆర్డినేటర్ ఫణి కంతేటి, న్యూ జెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్ నారెపలేపు, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, ఫౌండేషన్ కోశాధికారి శ్రీనివాస్ ఓరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక, దశరథ్ తలపనేని తదితరులు హాజరై కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు.

ఈ సందర్భంగా రవి పొట్లూరి మాట్లాడుతూ, న్యూయార్క్‌లో ఇంత వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం నిర్వహించడం ఆనందదాయకమని, తానా చరిత్రలో ఇది ఒక విశిష్టమైన కార్యక్రమంగా నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీనివాస్ భర్తవరపు, ప్రసాద్ కోయి మరియు న్యూయార్క్ టీమ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.




ఈ మహోత్సవానికి భక్తుల నుండి లభించిన విశేష స్పందన, రిజిస్ట్రేషన్లు మరియు ఆర్థిక సహకారం అందించిన దాతలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నమోదు చేసుకోలేకపోయిన భక్తులు కూడా స్వామివారి దర్శనం, ఆశీర్వాదాలు మరియు ప్రసాదం స్వీకరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణతోపాటు కమ్యూనిటీ బలోపేతమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని శ్రీనివాస్ భర్తవరపు తెలిపారు.

ఈ కార్యక్రమ ఏర్పాట్లను సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించిన న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు, ప్రసాద్ కోయిని తానా లీడర్‌షిప్ కొనియాడారు.

అలాగే న్యూయార్క్ టీమ్ సభ్యులు దిలీప్ ముసునూరు, శ్రీనివాస్ నాదెళ్ల, జితేంద్ర యార్లగడ్డ, ఉమా పోలిరెడ్డి, శ్రీనివాస్ పలాటి, ప్రదీప్ అరవేటి, రాజేష్ కడియాల, సునీల్ చల్లగుళ్ల, రవీంద్ర ఉప్పాల, సురేష్ మల్నీడి, కృష్ణకిషోర్ జమ్ముల, శ్రీహరి పర్ణ, కలీం మహమ్మద్, రాఘవేంద్ర మాదాల, విజయ్‌కుమార్ లావు



తదితరులు కార్యక్రమ విజయానికి విశేష కృషి చేశారు.

తానా వాలంటీర్లు ఆశ్రిత కోయి, సమన్విత మిన్నెకంటి, గీతికా చల్ల, వరుణ్ భర్తవరపు, శరణ్ భర్తవరపు, రజిత్ రెడ్డి, రమ్య రెడ్డి, శ్రీప్రియా శ్రీధర్, కావ్య మల్లేపల్లి, మజ్జి తులసీలక్ష్మి, శాన్వి కంకణాల, అందించిన సేవలు కార్యక్రమ విజయానికి ముఖ్య కారణమయ్యాయి.

ప్రత్యేకంగా దైవ భక్తి గీతాలు ఆలపించిన ఆశ్రిత కోయి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.







స్పెషల్ గెస్ట్ టౌన్ అఫ్ నార్త్ హేంప్స్టెడ్ టౌన్ క్లర్క్ రాగిణి శ్రీవాత్సవ ఈ కార్యక్రమానికి విచ్చేసి తానా చేసే సేవలను కొనియాడారు. ఈ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించడం లో సహకరించిన భక్తులందరికీ తానా న్యూయార్క్ టీమ్ తరఫున న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# SUMMER WORKSHOPS

# భారతీయ జ్ఞాన సంపద

**Give your child the gift of culture, values, and joyful learning through the Indian Knowledge System!**



Multiple Batches : June & July

**ALL AGE GROUPS WELCOME**

వేమన పద్యాలు
Vemana Padyalu

రామాయణ కథలు
Ramayana Stories

పంచతంత్ర కథలు
Panchatantra Stories

సుభాషితాలు
Subhashitalu

**Limited Spots**

Scan QR Code for Registration

Special Teen Batch: Management Lessons from Ramayan

**Grand Finale (August): A student showcase**

**Teachers and storytellers are also welcome to join**

https://events.tana.org/event/viswa-gurukulam-2026

**Dr. NAREN KODALI**, President | **SRINIVAS LAVU**, EVP

More info:

**RAJANI MARAM** - viswagurukulam@tana.org

Registrations are also open for the year-long program: అంకురం – Values & Virtues from the Ramayanam.

# మిడ్ అట్లాంటిక్ బ్లడ్ డ్రైవ్‌కు మంచి స్పందన

సినీ దిగ్గజ నటుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతిని పురస్కరించుకుని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీమ్ నిర్వహించిన బ్లడ్ డ్రైవ్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. ఈ రక్తదాన శిబిరాన్ని తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ప్రాణాలను కాపాడే ఈ గొప్ప కార్యక్రమానికి 40 మందికి పైగా దాతలు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు తానా మిడ్-అట్లాంటిక్ బృందాన్ని, మిడ్ అట్లాంటిక్ రీజినల్ రిప్రజంటేటివ్ ఫణి కంతేటిని, స్వచ్ఛంద సేవకులను, దాతలను ఆయన అభినందించారు. అలాగే, యాభైసార్లకు పైగా రక్తదానం చేసి అరుదైన మైలురాయిని అందుకున్న రంజిత్ కోమటిని ప్రత్యేకంగా అభినందించడంతోపాటు ఘనంగా సత్కరించారు.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి కూడా టీమ్ సేవను ప్రత్యేకంగా ప్రశంసించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంతోమంది ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి వేదికను ఉచితంగా అందించిన వేణు సంగనికి, కార్యక్రమ నిర్వహణకు తోడ్పాటును అందించిన బ్లడ్ బ్యాంక్ ఆఫ్ డెల్మార్వా బృందానికి తానా నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి గ్రాండ్ స్పాన్సర్‌గా స్ర్పూస్











ఇన్ఫోటెక్ వ్యవహరించింది. ప్రీమియం స్పాన్సర్‌గా టెస్లా రియాల్టీ గ్రూపు, స్పానర్లుగా తనిష్క్ యుఎస్ఎ, చు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఓక్స్‌టన్, స్ప్రింగ్ ఈగిల్స్, రియల్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ వారణాసి కంపెనీలు వ్యవహరించాయి.

ఈ కార్యక్రమంలో సురేష్ యలమంచి, భవాని క్రొత్తపల్లి, శైలజ కస్తూరి, సరోజ పావులూరి, విశ్వనాథ్ కోగంటి, రంజిత్ మామిడి, శ్రీధర్ సాదినేని, శ్రీనివాస్ అబ్బూరి, హరి, గౌరి కర్రోతు, నాగరాజ్, కోటి యాగంటి, శ్రీకాంత్ గుదూరు, ప్రసాద్ కునారపు, రమణ కోత, మధు నల్ల పాల్గొన్నారు. ❀





# న్యూజెర్సీలో విజయవంతంగా CPR & AED శిక్షణ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ బృందం ఆధ్వర్యంలో కెండల్ పార్క్ ఫస్ట్ ఎయిడ్ అండ్ రెస్క్యూ స్క్వాడ్‌లో విజయవంతంగా CPR & AED శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కుటుంబాలు, యువత, విద్యార్థులు మరియు స్థానిక కమ్యూనిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే కీలక నైపుణ్యాలను అభ్యసించారు.

ఈ శిక్షణను చీఫ్ అల్ లో-బీర్ నిర్వహించారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, సీపీఆర్ (Cardiopulmonary Resuscitation) ఎలా చేయాలి, AED (Automated External Defibrillator) పరికరాన్ని ఎలా ఉపయోగించాలి వంటి అంశాలపై ఆయన సమగ్రంగా అవగాహన కల్పించారు. పాల్గొన్నవారు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా మరియు శిక్షణ మోడల్స్‌పై ప్రాక్టికల్‌గా అభ్యసించి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే నమ్మకాన్ని పెంపొందించుకున్నారు.

ఈ సందర్భంగా చీఫ్ అల్ లో-బీర్, రెండు సంవత్సరాల క్రితం తానా అందించిన LUCAS Chest Compression System గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన మాట్లాడుతూ, “తానా అందించిన LUCAS Chest Compression System మా అత్యవసర సేవల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. ఈ పరికరం గుండెపోటు వచ్చిన రోగులకు ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో కూడా నిరంతరాయంగా, నాణ్యమైన ఛెస్ట్ కంప్రెషన్స్ అందించడానికి ఎంతో సహాయపడుతోంది. గత రెండు సంవత్సరాలుగా ఇది మా ప్రాంతంలో అనేక ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషించింది. ప్రజల భద్రత కోసం ఇలాంటి విలువైన పరికరాన్ని అందించిన తానాకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు,” అన్నారు.

LUCAS Chest Compression System అనేది గుండె ఆగిపోయిన రోగులకు ఆటోమేటిక్‌గా, అలసట లేకుండా, నిరంతరాయంగా ఛెస్ట్ కంప్రెషన్స్ అందించే





అత్యాధునిక పరికరం. ఇది మెదడు మరియు ఇతర కీలక అవయవాలకు రక్తప్రసరణ కొనసాగించడంలో సహాయపడుతూ ప్రాణరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు డా. నరేన్ కొడాలి, కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లావు నాయకత్వంలో నిర్వహించబడింది. కార్యక్రమవిజయానికి తానా కోశాధికారి రాజా కసుకుర్తి, న్యూజెర్సీ రీజినల్ రిప్రజెంటేటివ్ సుధీర్‌చంద్ర నారేపలుపు, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, ఫౌండేషన్ కోశాధికారి శ్రీనివాస్ ఒరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేకా, ఎన్.జే. తానా కేర్స్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కల్వకోలు, తానా ఎన్.జే. టీమ్ స్క్వేర్ కోఆర్డినేటర్ రవి మాచర్ల, తానా వాలంటీర్లు హరీష్



కోయ, దశరథ్ తాళ్లపనేని, స్థానిక హైస్కూల్ విద్యార్థిని మరియు కెండల్ పార్క్ జుమీ వాలంటీర్ వర్షా నారేపలుపు విశేషంగా కృషి చేశారు.

తానా నాయకత్వం వర్షా నారేపలుపు సేవలను ప్రత్యేకంగా అభినందించింది. స్థానిక హైస్కూల్ విద్యార్థినిగా ఉండి, EMS వాలంటీర్‌గా సమాజసేవలో చురుకుగా పాల్గొంటున్న ఆమె యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దలతోపాటు చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని సీపీఆర్ పద్ధతులను అభ్యసించారు. యువతలో సేవాభావం, అత్యవసర పరిస్థితులపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.









ఈ సందర్భంగా తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, "తానా కేవలం సాంస్కృతిక సంస్థ మాత్రమే కాదు. సమాజానికి సేవ చేయడం, అవగాహన కల్పించడం, ప్రజలను శక్తివంతం చేయడం మా ప్రధాన లక్ష్యం. CPR మరియు AED శిక్షణ వంటి కార్యక్రమాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడ గల నైపుణ్యాలను అందిస్తాయి. ఉత్తర అమెరికా మరియు భారతదేశంలో తానా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఆహార పంపిణీ, యువత అభివృద్ధి కార్య క్రమాలు, విద్యా కార్యక్రమాలు, రైతు సహాయ కార్య క్రమాలు, రక్తదాన శిబిరాలు, విపత్తు సహాయక చర్యలు వంటి అనేక సేవా కార్య క్రమాలను నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది."

"రెండు సంవత్సరాల క్రితం LUCAS పరికరాన్ని తానా అందించి నప్పుడు మా లక్ష్యం ఒక్కటే– ప్రాణాలను కాపాడడం. నేడు ఆ పరికరం ఈ ప్రాంతంలో ప్రాణాలను రక్షించడంలో ఎంతగానో ఉపయోగపడుతోందని చీఫ్ అల్ లో–బీర్ చెప్పడం ఎంతో ఆనందంగా ఉంది. సమాజ సేవ తానా యొక్క ప్రధాన ధ్యేయం. ఆరోగ్యం, విద్య, యువత అభివృద్ధి, అత్యవసర సేవలు, రైతు సంక్షేమం, మానవతా సేవలు వంటి అనేక రంగాలలో తానా తన సేవలను కొనసాగిస్తుంది."







"తానా యొక్క అసలైన బలం మా వాలంటీర్లు. ప్రతి సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి వారి అంకితభావం, నిస్వార్థ సేవే కారణం. రవి మాచర్ల, హరీష్ కోయ, దశరథ్ తాళ్లపనేని, వర్షా నారేపలుపు మరియు ఈ కార్యక్రమంలో భాగమైన ప్రతి వాలంటీర్‌కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యంగా వర్షా వంటి యువత సమాజసేవలో ముందుండటం ఎంతో స్ఫూర్తిదాయకం. ఇలాంటి యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం తానా ప్రధాన లక్ష్యాలలో ఒకటి."

కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన చీఫ్ అల్ లో–బీర్, కెండల్ పార్క్ ఫస్ట్ ఎయిడ్ అండ్ రెస్క్యూ స్క్వాడ్, వాలంటీర్లు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి తానా నాయకత్వం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

ఈ CPR & AED శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రజారోగ్య అవగాహన, అత్యవసర పరిస్థితులలో స్పందించే సామర్థ్యం, యువతలో సేవా స్ఫూర్తి మరియు సమాజ సాధికారతను పెంపొందించేందుకు తానా చేస్తున్న కృషికి ఇది మరో నిదర్శనంగా నిలిచింది.

## తానా క్రీడా సంబరాలు...

# న్యూజెర్సీలో ఘనంగా పికిల్‌బాల్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తానా న్యూజెర్సీ పికిల్ బాల్ టోర్నమెంట్ ఘన విజయాన్ని సాధించింది. న్యూజెర్సీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పికిల్ బాల్ క్రీడాకారులు పాల్గొని ఉత్కంఠభరితమైన పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ టోర్నమెంట్‌కు క్రీడాకారులతో పాటు పెద్ద సంఖ్యలో తెలుగు కుటుంబాలు, క్రీడాభిమానులు, సంఘ సభ్యులు హాజరై పోటీలను ఆసక్తిగా వీక్షించారు. ప్రేక్షకుల హర్షధ్వానాలతో మైదానం సందడిగా మారి, పోటీలు మరింత ఉత్సాహభరితంగా సాగాయి.

టోర్నమెంట్‌లో జరిగిన పోటీలు అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగాయి. పాల్గొన్న ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తి, నైపుణ్యం మరియు జట్టు సమన్వయాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. న్యూజెర్సీలో పికిల్‌బాల్ క్రీడకు పెరుగుతున్న ఆదరణకు ఈ టోర్నమెంట్ నిదర్శనంగా నిలిచింది.

పోటీల ముగింపు సందర్భంగా విజేతలు, రన్నరప్‌లు మరియు ద్వితీయ రన్నరప్‌లకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. మొదటి స్థాన విజేతలకు $500, రన్నరప్‌లకు $250, ద్వితీయ రన్నరప్‌లకు $150 నగదు బహుమతులతోపాటు ప్రత్యేక ట్రోఫీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన ఆటగాళ్లు, వాలంటీర్లు, నిర్వాహకులు, మద్దతుదారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు డా. నరేన్ కోడాలి, కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లావు, కోశాధికారి రాజా కసుకుర్తి, న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్ చంద్ నారేపలుపు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ చావా, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీనివాస్ ఒరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక, మాజీ న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి రామకృష్ణ వాసిరెడ్డి, తానా వాలంటీర్లు దశరథ్ తాళ్లపనేని మరియు హరీష్ కోయల నాయకత్వం మరియు సహకారంతో నిర్వహించబడింది. కార్యక్రమ సమన్వయంలో హరిబాబు గంగవరపు (NJ Sports





Coordinator), ప్రవీణ్ కల్వకొల్లు (NJ TANA Cares Coordinator), రవి మాచర్ల (NJ TeamSquare Chair) కీలక పాత్ర పోషించారు.

ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన క్రీడాకారులు, వాలంటీర్లు, ప్రేక్షకులు మరియు మద్దతుదారులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు సమాజంలో క్రీడల పట్ల పెరుగుతున్న ఆసక్తిని మరియు సమాజ ఐక్యతను ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.












# చార్లెట్‌లో పికిల్ బాల్ టోర్నమెంట్ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కమ్యూనిటీ కోసం వివిధ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి తెలిసిందే. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో ఆటల పోటీలను తానా ప్రారంభించింది. అందులో బాగంగా శనివారం, జూన్ 6న కన్నపోలిస్‌లోని 'కరోలినా పికిల్‌బాల్ క్లబ్' వేదికగా నిర్వహించిన 'తానా పికిల్‌బాల్ టోర్నమెంట్' అత్యంత వైభవంగా, విజయవంతంగా జరిగింది.

చార్లెట్ ప్రాంతంతో పాటు జాతీయస్థాయిలో పికిల్ బాల్ క్రీడను ప్రోత్సహించడంలో తానాకు ఎల్లప్పుడూ ముందు ఉంటుంది. కొన్నేళ్ల క్రితమే తెలుగు కమ్యూనిటీలో పికిల్‌బాల్ టోర్నమెంట్‌ను పరిచయం చేసిన ఘనత తానాదే. నాటి నుండి నేటి వరకు ఈ క్రీడ పట్ల ఆదరణ పెరుగుతూ వస్తోంది. మహిళలు, పురుషులు, పిల్లలు ఈ టోర్నమెంట్‌లో ఆడేందుకు ఉత్సాహం చూపుతున్నారు. బిగినర్, ఇంటర్మీడియెడ్, అడ్వాన్స్‌డ్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో పోటీలు జరిగాయి. ఎక్కువమంది పాల్గొనడంతో పోటీలు ఆసక్తిగా సాగాయి.

ఈ మెగా టోర్నమెంట్‌లో 65కు పైగా టీములు ఉత్సాహంగా పాల్గొని తలపడ్డాయి. టోర్నమెంట్‌ను ఇంతటి భారీస్థాయిలో విజయవంతం చేసిన ఆటగాళ్లను, నిర్వాహక బృందాన్ని తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీని లావు అభినందించారు.

తానా అప్పలాచియన్ రీజినల్ రిప్రజెంటేటివ్ రవి(నాని) వడ్లమూడి నేతృత్వంలో ఈ ఈవెంట్ విజయవంతంగా సాగింది. చార్లెట్ పికిల్‌బాల్ టీమ్ సభ్యులు తారక్ పూడి, కార్తీక్ పాండ్రా, పవన్ పెట్టంబరం వెంకట, స్పోర్ట్స్ చైర్ దినేష్ దొంగ తదితరులు ఈ టోర్నమెంట్ నిర్వహణలో కీలకపాత్ర పోషించారు.

వీరితోపాటు స్థానిక తానా నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, మాధురి ఏలూరి, కిరణ్ కొత్తపల్లి, అన్నే రమణ కూడా ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి విశేష కృషి చేశారు.

ఈ కార్యక్రమం సజావుగా సాగడంలో తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి కీలకపాత్ర వహించారు. ఈవెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏర్పాటుచేయడం,








పేమెంట్ల ట్రాకింగ్, టోర్నమెంట్ అంతటా ఆర్థిక సమన్వయాన్ని అద్భుతంగా పర్యవేక్షించి ఈవెంట్ ఎంతో క్రమశిక్షణతో, సమర్థవంతంగా విజయవంతం కావడానికి ఆయన ఎంతో మద్దతును అందించారు. వారికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా, రన్నరప్‌లుగా నిలిచిన టీములకు ముగింపు వేడుకలో ఘనంగా ట్రోఫీలను అందజేశారు. ఈ ఈవెంట్‌కు స్పాన్సర్లుగా వ్యవహరించిన నవాబీ హైదరాబాద్ హౌస్, కోల్డ్‌వెల్ బ్యాంకర్ రియల్టీ– రఘు వేమూరి, ట్యుటెలరీ






ఇంక్ సంస్థలకు తానా నాయకత్వం కృతజ్ఞతలు తెలియజేసింది.

ఈ వేసవి కాలంలో తానా ఆధ్వర్యంలో మరిన్ని ఆటల పోటీలు జరగనున్నాయి. రాబోయే రోజుల్లో బ్యాడ్మింటన్, క్రికెట్, పురుషుల, మహిళల వాలీబాల్, కిడ్స్ స్పోర్ట్స్, ఐపీఎల్ స్టైల్ వాలీబాల్, త్రోబాల్ వంటి క్రీడాపోటీలను భారీ స్థాయిలో నిర్వహించేందుకు తానా సిద్ధమవుతోంది.





ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

TANA — Our Youth are Our Heritage — Est 1977 — www.tana.org

## TANA MID ATLANTIC

# FATHER'S DAY Celebrations

# WALKING WITH DAD

## నాన్నతో నడక

SINCE JULY 2025 TANA MID ATLANTIC 40TH EVENT

Free event (RSVP)

LUNCH WILL BE PROVIDED

**JUNE 21st 2026**

Time : 10:00AM EST

Park Address :
Valley Forge National Historical Park
3000 Valley Creek Rd, Wayne, PA 19087

THANK YOU FOR EVERYTHING నాన్న
YOU MEAN THE WORLD TO US

Scan for Registration

https://tinyurl.com/9kahr7zr

TANA Mid Atlantic Team

Contact : phillytana@gmail.com | (610) 620 - 4135


Premium sponsor

Prasad Kunarapu
Licensed PA Realtor
TESLA REALTY GROUP

TANISHQ USA

CHUGH FINANCIAL SERVICES
WWW.CHUGH-FIN.COM

OAKSTON

ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement

REAL PROPERTY MANAGEMENT
Ravi Varanasi

# విజయవంతంగా ఎవరెస్ట్ మారథాన్ పూర్తిచేసిన తానా బోర్డ్ ఛైర్మన్ డా. నాగేంద్ర శ్రీనివాస్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) బోర్డ్ ఛైర్మన్, డా.నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన మైలురాయిని అధిగమించారు. ప్రపంచం లోనే అత్యంత కఠినమైనదిగా, ఎంతో విపత్కరమైనదిగా గుర్తింపు పొందిన టెన్జింగ్–హిల్లరీ ఎవరెస్ట్ మారథాన్‌ను ఆయన విజయవంతంగా పూర్తిచేశారు. గ్లోబల్ వేదికపై తెలుగువారి పట్టుదలను, సాహస పటిమను చాటారు.

ఏటా ఎవరెస్ట్ బేస్ క్యాంప్ పరిసర ప్రాంతాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ మారథాన్, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో జరిగే రన్నింగ్ ఈవెంట్‌గా రికార్డుకెక్కింది. సముద్ర మట్టానికి దాదాపు 5,364 మీటర్ల ఎత్తులో, ఆక్సిజన్ స్థాయిలు చాలా తక్కువగా ఉండేచోట ఈ రేసు సాగుతుంది. మైనస్ డిగ్రీల తీవ్రమైన చలి, గడ్డకట్టే మంచు కొండలు, ప్రమాదకరమైన ఘాట్ రోడ్లు వంటి కఠిన వాతావరణ పరిస్థితులను తట్టుకుని డా. నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి ఈ రేసును పూర్తి చేయడం ఆయన సంకల్పానికి, శారీరక సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది.




పురాణ ఇతిహాసాల ఆధారంగా రూపొందించిన 'తానా విశ్వ గురుకులం' అనే సరికొత్త విద్యా బోధనా పద్ధతిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి, ముఖ్యంగా అమెరికాలోని ప్రవాసాంధ్రులకు పరిచయం చేయడమే ఈ యాత్ర వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తానా సంస్థ ఆశయాలను, సిద్ధాంతాలను దాని వ్యవస్థాపక లక్ష్యాలను సమాజంలోకి బలంగా తీసుకు వెళ్లేందుకే డా. నాగేంద్ర శ్రీనివాస్ ఇలాంటి అత్యంత కష్టతరమైన సాహసాన్ని ఎంచుకున్నట్లు స్పష్టమవుతోంది.

డా. నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి కేవలం రన్నర్ మాత్రమే కాకుండా గొప్ప పర్వతారోహకుడిగానూ రాణిస్తున్నారు. ప్రపంచంలోని ఏడు అత్యున్నత శిఖరాల (Seven Summits) జాబితాలో ఇప్పటికే మూడు ప్రధాన పర్వతాలను ఆయన విజయవంతంగా అధిరోహించడం విశేషం.

ఇండోనేషియాలోని కార్స్టెన్స్ పిరమిడ్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించారు.

రష్యాలోని అత్యున్నత పర్వతం మౌంట్ ఎల్బ్రస్ పై అడుగుపెట్టారు.

టాంజానియాలోని మౌంట్ కిలిమంజారో శిఖరాన్ని సైతం అధిరోహించారు.

ఈ విజయం తర్వాత ఆయన మాట్లాడుతూ... తానా నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. అదేవిధంగా, 2027లో డా.నరేన్ కొడాలి అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోయే తానా స్వర్ణోత్సవాలను (TANA Golden Jubilee) గ్రాండ్‌గా నిర్వహించేందుకు, ఆ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ తమ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా డా.నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి పిలుపునిచ్చారు.


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
TANA NJ
Hiking -26
"Better Tomorrow Begins with a Step."
Date :
Saturday, July 11th 2026
Time :
8:00 AM EST
Location :
Sourland Mountain Hiking Trail
415 E Mountain Rd, Hillsborough Township, NJ-08844
Registration Link : TBD
Dr. NAREN KODALI
President
SRINIVAS LAVU
EVP
DASARADHA TALAPANENI
Hiking Coordinator - (320) 492 -1052
SRINIVAS CHERUKURI
Youth Coordinator
SUDHEER NAREPALEPU
RR
RAJA KASUKURTHI
Treasurer
SRINIVAS ORUGANTI
Foundation Trustee
SATISH C MEKA
Foundation Trustee
SYAM PRASAD AMBATI
Youth Volunteer
AAKANKSHA TALAPANENI | BAVESH KALLEMPUDI | NITHYA CHERUKURI | AARADHYA CHERUKURI,
VAMSHI CHAND NAREPALEPU | VARSHA CHAND NAREPALEPU




# భారతీరాజా

నాకు బాగా గుర్తు.

రంగరాజపురం మెయిన్‌రోడ్ మలుపు తిరగబోతా వుండగా కుడిపక్క నుండే ఒకనాటి ఫేమస్ సినిమా పత్రిక 'సినిమారంగం' ఆఫీసు గోడ మీద అంటించుందా ఫోర్ షీట్ పోస్టర్.

పెరిగిన గెడ్డంతో పెద్ద తల, నోట్లోంచి నములుతున్న ఎఱ్ఱటి తమలపాకుల చొంగ. ముక్కుకి కాడ.

అచ్చం పల్లెటూరోళ్లా నవ్వుతున్న ఈ యాక్టరు ఎవడా అని ఆ పోస్టర్ ఎదురుగుండా నిలబడిపోయి చూస్తున్న నాకు కాసేపటికర్థమయ్యింది, ఆ మనిషి కమలహాసన్ అని.

# మళ్లీ పొలమారిన జ్ఞాపకాలు





భారతీరాజా మొదటి సినిమా 'పదనారు వయదినిలే'



ఇళయరాజా, భారతీరాజా

అంతకుముందు మా రాంపురం కిషోర్ టాకీస్‌లో ఆడిన మన్మధలీలలో కమలహాసన్‌కీ ఈ కమలహాసన్‌కీ ఏవన్నా సంబంధం వుందా? ఏమాత్రమన్నా వయసం గట్టగలమా? అయ్యబాబోయ్ ఇంత మార్పా!!!... అసలీ డైరెక్టరెవరా అని చూస్తే అంతకుముందు ఎరగని పేరు... భారతీరాజా. సినిమా పేరు *16 వయనిదినిలే.* మిడ్‌లేండ్ థియేటర్లో రేపు శుక్రవారం రిలీజు.

రిలీజైన ఆ వారంలోనే ఆ సినిమా చూసేసిన నాకు కమలహాసనూ లేదు శ్రీదేవీ లేదు విలను రజనీకాంత్ అసలే లేదు. డైరెక్టర్ భారతీరాజా. ఎవరీ భారతీరాజా??? ఆనాటినించీ భారతీరాజా మైకం కమ్మేసింది నన్ను.

ఇంకక్కడ్నించి ఎవళ్లబడితే ఆళ్లు తెగ చెప్పు కుంటున్నారీ సినిమాని. గ్రామీణ నేపథ్యంలో చాలా సినిమాలొచ్చినియ్యి తమిళంలో. కానీ, ఇంత సహజంగా ఉందేంటీ. భారతీరాజాగారి ఊరు అల్లినగరంలో జనా లంతా ఇవేళ తెరమీద కొచ్చేసినట్టుంది.

కొన్నాళ్ల తర్వాత *శంకరాభరణం* సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రోజులు.

రావ్ థియేటర్ దగ్గర గోడ మీద పోస్టర్. సినిమా పేరు *కిళక్కేపోగుం రైల్.* ...భారతీరాజా.

ఠక్కునాగిపోయేను.

తమిళంలో రాసున్న భారతీరాజా పేరు చదూతానే వున్న నాకు హీరో ముఖం తెరపార జూసేకా ఎక్కడో చూసినట్టుందే... అనుకుంటా, అప్పుడప్పుడూ మా రూమ్‌లోకొచ్చి పడుకునే సుధాకర్‌గాళ్లాగున్నాడే అను కుంటా ఒత్తవాడై స్ట్రీట్‌లో ఉన్న మా రూమ్‌లోకెళ్లి నిద్రోతున్న రాజారెడ్డిగాడ్ని లేపి, "ఏరా సుధాకరేంటీ మధ్య మన రూమ్‌కి రాటంలేదు?" అన్నాను.

"ఏమో నాకేం తెల్దు... ఇప్పుడాడి గొడవెందుకెహె," అంటా అటుపక్కకి తిరిగి పడుకున్నాడు.

ఆ కిళక్కేపోగుం రైల్ సినిమా కమలా థియేటర్‌లో ఆడ్తుంటే రాత్రెల్లి చూస్తే, ఇంకేముందీ అందులో హీరో సుధాకరే... అనుకుంటా సినిమాలోకి ఇన్వాల్వయ్యి పోయేను. సినిమా చివరి షాట్లో లవర్స్‌కి పచ్చజెండా ఊపుతున్న స్టేషను మేష్టరు. భారతీరాజా అతనేనంట.

ఇంకెన్నిసార్లు చూసేనో ఆ సినిమా. నా జీవితాన్ని ఓ కుదుపు కుదిపిందా సినిమా. మలుపు తిప్పిందా సినిమా.

గ్రామీణ నేపథ్యంలో సినిమా తియ్యాలంటే భారతీరాజా ఒక్కడే... ఆ పల్లెటూళ్లనించొచ్చిన ఈ భారతీ రాజాకి అవి తప్ప ఈ సిటీ ఈ మోడ్రన్ కల్చరూ మోడ్రన్ సినిమా ఏమాత్రం తెలీదు. ఎన్నని తీస్తాడా పల్లెటూరి సినిమాలు? ఎన్నని చూస్తాం మనం?

రకరకాలుగా మాటాడుకుంటున్నారు జనాలు.

ఏడిద నాగేశ్వర్రావుగారి దగ్గరకెళ్లి భారతీరాజాతో మనం సినిమా తీద్దామండీ అంటూ గొడవ పడ్తున్నానింకో పక్కనించి. మాటాడ్తే భారతీరాజా, ఇళయరాజాల టాపిక్కు తీసుకొస్తా తెగ విసిగించేస్తున్నానాయన్ని.

నాలుగు రోజుల్లో దీపావళి. తుఫాను. మద్రాసంతా నీళ్లమయం.

ఆవేళ నేనెళ్లేటప్పటికి, "నీకోసమే చూస్తున్నానయ్యా. భారతీరాజా ఆఫీసు ఎల్లయ్యమ్మన్ కాలనీలో అంటగదా, బయల్దేరదామా మరి?" అన్నారు నాగేశ్వర్రావుగారు.

బయట చూస్తే హోరుగాలి, భోరున వర్షం. సువర్ణా ఫిలింస్ రామ్మోహన్రావుగారి దగ్గర ఈయన కొన్న బ్రౌన్ కలర్ అంబాసిడర్ కార్లో బయల్దేరేం.

ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాము. వర్షమే వర్షం. బాబోయ్ నీళ్లే నీళ్లు.

ఉడ్‌లేండ్స్ డ్రైవిన్ రెస్టారెంట్ దాటేక రైట్‌కి తిరిగితే వచ్చే ఎల్లయ్యమ్మన్ కాలనీలో ఆ పాతమేడ మీద భారతీ రాజాగారి ఆఫీసు. కరెంట్ లేదు. చీకటి గుయ్యారం. మిడిల్ క్లాసు ఫర్నీచర్. బీరువాలో ఏవో తమిళ్ పుస్తకాల మధ్య ఇంగ్లీష్ టు తమిళ్ డిక్షనరీ. ఆ చీకటి వాతావరణం లాగే ఏ ఎక్స్‌ప్రెషనూ లేని ఆఫీసు బోయ్ ఒక పొడుగాటి తోక పుస్తకం లాంటిది పట్టుకొచ్చి, "దీంట్లో మీ పేరూ అడ్రసూ రాసెళ్లిపోండి," అన్నాడు.

తన పేరు రాద్దామని ఆ రూళ్ల కాయితాల పుస్తకం విడదీసి చూసిన నాగశ్వర్రావుగారూ షాకయి పడి పోయేరు. మా నెంబరు నూటయాభై ఎనిమిది. లిస్ట్ మొత్తం చదివిన నాగేశ్వర్రావుగారు, "అంతా ప్రొడ్యూసర్లే నయ్యా... ఆ డైరెక్టర్ భారతీరాజా కోసం అంతమంది ప్రొడ్యూసర్లా!!! ఆనాటినించి ఈనాటిదాకా ఒక డైరెక్టర్ కోసం అంతమంది ప్రొడ్యూసర్లు రావడం నేనెరగను," అన్న నాగేశ్వర్రావుగారు, పేరూ వివరాలూ రాసేక, "సార్ ఎక్కడా?" అన్నారు.


"దీపావళికి రిలీజ్ కాబోయే సినిమా పని ప్రసాద్ స్టూడియోలో జరుగుతుంటే అక్కడున్నారు," అన్నాడా ఆఫీసు బోయ్.

కారెక్కి ముస్లిమ్ డ్రైవర్ బాబుతో, "ప్రసాద్ స్టూడియోకెళ్లు," అన్నారు నాగేశ్వర్రావుగారు.

ఎక్కడా ఆగడంలేదు వర్షం. ఆగాగి వెళ్తున్న కారు ప్రసాద్ స్టూడియోలో కెళ్లేటప్పటికి కొన్ని గంటలు పట్టింది.

ప్రసాద్ స్టూడియో లోపల రికార్డింగ్ థియేటర్లో ఎల్లుండి రిలీజ్ కాబోతున్న సిగప్పు రోజాక్కళ్ (ఎర్ర గులాబీలు) తాలూకు రీ రికార్డింగ్‌కు సంబంధించిన పేచ్ వర్క్ జరుగుతుంది.

ఆ చీకట్లో అదే చూడ్డం భారతీరాజాని. ఆయన ఎదురుగుండా బెల్‌బాటం పాంటూ హిప్పీ క్రాపుతో ఇంకో



మనిషి కూర్చునున్నారు. ఆయనెవరంటే... ది గ్రేట్ ఇళయరాజా.

భారతీరాజాని కల్సిన ఏడిద నాగేశ్వర్రావుగారు, "మీతో సిన్మా చెయ్యడానికొచ్చేం," అన్నారు.

నవ్వేసిన భారతీరాజా, 'చేద్దాం... చేద్దాం,' అన్న టైపులో మాటాడేరు.

"అప్పుడప్పుడూ కలుస్తుంటాను టచ్‌లో ఉంటాను," అని నాగేశ్వర్రావుగారంటుంటే ఆ భారతీరాజానీ ఇళయరాజానీ రెప్పార్పకుండా చూస్తా వుండిపోయేన్నేను.

*

దీపావళికి రిలీజైన సినిమాల్లో చాలా గొప్ప సినిమాగా పేరొచ్చింది సిగప్పురోజాక్కళ్‌కి. పల్లెటూరి సిన్మాలకి పరిమితం భారతీరాజా అన్న జనం నోళ్లు మూసేసుకున్నారు. అంత మోడ్రన్‌గా వుంది సిగప్పు రోజాక్కళ్ సినిమా. రెండే పాటలు. మహాద్భుతంగా వున్నాయి. బెస్ట్ డైరెక్టర్‌గా ఫిలింఫేర్ అవార్డొచ్చింది.

ఏదో ఫంక్షన్లో, "భారతీరాజా ఇళయరాజా భాగ్యరాజా... రాజాలమయం ఇప్పుడు," అన్నారు శివాజీగణేశన్.

*

ఏవీఎమ్ స్టూడియో 'సి' థియేటర్లో రికార్డింగ్ అవుతుంటే వెళ్లాం. తందన నందన తాళంలో... (తెలుగు) ఎంత అద్భుతమైన పాట. భారతీరాజాగారి కోసం వచ్చే జనం చాలా ఎక్కువగా కనిపించేరు. ఎన్.ఎన్. సిప్పీ కొడుకంట. ఆయనొచ్చేడు బాంబేనించి. ఏ స్టార్‌కీ లేని గ్లామర్ ఆ భారతీరాజాకి.

ఈ సిన్మాలో హీరో రైటర్ భాగ్యరాజ్, హీరోయిన్ రతి.

రతి టాపిక్ వచ్చినపుడు, "ఇంతమంది హీరోయిన్లని పరిచయం చేసిన నేను రతిలాంటి మనిషి నెప్పుడూ చూళ్లేదు. ఈ జన్మలో ఆ మనిషితో ఇక పని చెయ్యను," అన్నారు భారతీరాజా.

ఈగా థియేటర్లో రిలీజైన ఈ సిన్మా కూడా హిట్టే.

*

మళ్లీ రతితో సినిమా చెయ్యనన్న భారతీరాజాగారు తర్వాత సినిమాలో ఇద్దరు హీరోయిన్లలో ఒకతె కింద మళ్లీ రతిని పెట్టడానికి కారణం తెలీదు.

హీరో సుధాకర్, మరో హీరో అయిన మలయాళీ విజయన్. భారతీరాజాగారే డబ్బింగ్ చెప్పేరతనికి.




*భారతీరాజా సినీజీవితాన్ని ఎక్కడికో తీసుకెళ్లిన 'సిగప్పు రోజాక్కళ్' (తెలుగులో 'ఎర్ర గులాబీలు')*



'సీతాకోకచిలక' సినిమాలో కార్తీక్, ముచ్చెర్ల అరుణ



భారతీరాజాతో వంశీ

మొట్టమొదటి తరం తెలుగు హీరో స్వామి హీరోయిన్ తండ్రి వేషం వేసిన ఈ సినిమా పేరు నిరమ్మారాద పూక్కళ్.

మౌంట్ రోడ్లో వున్న సఫైర్ థియేటర్లో రిలీజైంది.

ఈ సినిమా అన్నా ఫ్లాపయితే బాగుండ్ను అనుకుంటున్న భారతీరాజాగారికి చుక్కెదురైంది. ఈ సిన్మా కూడా సూపర్ హిట్టే.

*

దీని తర్వాత సినిమా నిళల్‌గళ్.

లక్ష్మీకాలనీలో ఉన్న ప్రివ్యూ థియేటర్లో దీని ప్రివ్యూ వేస్తే గేటు దగ్గర నిలబడ్డ భారతీరాజాగారు జనాన్ని లెక్కెట్టి మరీ పంపిస్తున్నారు లోపలికి.

చాలా రెగ్యులర్‌గా భారతీరాజా టచ్‌లో వుంటున్న ఏడిద నాగేశ్వర్రావుగారికి ముగ్గురబ్బాయిలూ ఒక అమ్మాయి అని తెలుసు.

గేటు దగ్గర నిలబడి జనాన్ని లెక్కెట్టి మరీ లోపలికి పంపిస్తున్న భారతీరాజా నాగేశ్వర్రావుగారి పెద్దబ్బాయి విశ్వమోహన్, రెండోవాడిగా నేనూ, మూడో అబ్బాయి రాజాని లోపలికి పంపించిన భారతీరాజాగారు, ఆలస్యంగా వచ్చిన శ్రీరామ్, నేను నాగేశ్వర్రావుగారి రెండో అబ్బాయిని అంటే, "రెండోవాడు ఇప్పుడే లోపలి కెళ్లిపోయేడు. నువ్వు చెప్పేస్తే నమ్మేసేంత అమాయకుడ్ని గాదు బయటికి పో," అని తోసేసేరు శ్రీరామ్‌ని.

చాలా అద్భుతంగా ఉన్న ఈ నిళల్‌గళ్ సిన్మా ఫ్లాపయింది. దీనికి పోటీగా రిలీజైన బాలచందర్‌గారి వరుమయిన్ నీరమ్ సివక్కుమ్ (తెలుగులో ఆకలిరాజ్యం) హిట్టు.

సినిమా హిట్టూ ఫ్లాపూ ఎవరి చేతుల్లోనూ ఉండదు. భారతీరాజాగారు హీరోగా యాక్ట్ చేసిన తర్వాతి సినిమా కల్లుక్కుళ్ ఈరమ్ (గండశిలలో కూడా గుక్కెడు నీళ్లు) కూడా సూపర్ ఫ్లాపు. నిజానికి భారతీరాజా సినిమాలన్నింటిలోకీ టెక్నికల్‌గా చాలా గొప్ప సినిమా ఇది. నాకిష్టమైన వెన్నిరాడై నిర్మలుంది దీంట్లో. నాకిష్టమైన అద్భుతమైన పాటలున్నాయి దీంట్లో.


తర్వాత సినిమా పేరు అలైగళ్ ఓయవదిల్లై. ప్రొడ్యూసర్ ఇళయరాజాగారి అన్నయ్య ఆర్. డి. భాస్కర్. తెలుగు వెర్షన్ పేరు సీతాకోకచిలక. దీనికి నిర్మాత ఏడిద నాగేశ్వర్రావు.

భారతీరాజా అంటే నాకెంత పేషనో ఎంత ప్రాణమో ఆయనకి చెప్పి నన్ను అసిస్టెంట్ డైరెక్టర్ గా జాయిన్ చేసేరు నాగేశ్వర్రావుగారు.

నేను ఫలానా హీరోకీ, హీరోయిన్‌కీ ఫ్యాన్ని ఎప్పుడూ కాదు.

నా జన్మకి ఒకే ఒక్క డైరెక్టర్‌కి ఫ్యాన్ని.

అదెవరంటే భారతీరాజా.



*'సీతాకోకచిలుక' సినిమా వర్కింగ్ స్టిల్*

ఆ సీతాకోకచిలుక సినిమాకి కన్యాకుమారి దగ్గరున్న నాగర్ కోయిల్ టౌన్ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్నంత కాలం ఆ పెద్ద షెడ్యూలంతా ఒక ఈస్ట్మన్ కలర్ కలలా గడిచింది.

ఏడిద నాగేశ్వరరావుగారి ఎంకరేజ్మెంట్తో ఆ సినిమాకి ఐదు నిమిషాల ట్రైలర్ చేసిన నన్ను ఆనాడే మెచ్చుకుని బ్లెస్ చేసేరు మా గురువు భారతీరాజాగారు. ఆ ఆశీర్వాదం సితార సినిమాకి నేను తీసుకున్న నేషనల్ అవార్డ్ కంటే గొప్పది.

నేను డేవిడ్లీన్ సినిమాలు చూస్తున్నప్పుడు మధ్య మధ్యలో ఒక డైరెక్టర్ గుర్తొస్తుంటాడు. అదెవరంటే భారతీరాజా.

పోలిష్ డైరెక్టర్ క్రిస్టాఫ్ కిస్లవస్కీ సినిమాలు చూస్తున్నప్పుడు మధ్యమధ్యలో ఒక డైరెక్టర్ గుర్తొస్తుంటాడు. అదెవరంటే భారతీరాజా.

రష్యన్ డైరెక్టర్ ఆండ్రూ టార్కవస్కీ సినిమాలు చూస్తున్నప్పుడు మధ్యమధ్యలో ఒక డైరెక్టర్ గుర్తొస్తుంటాడు. అదెవరంటే భారతీరాజా.

ది గ్రేట్ సత్యజిత్ రే సినిమా జీవితాన్ని ప్రభావితం చేసిన ఒకే ఒక సినిమా బైస్కిల్ థీవ్స్ డైరెక్టర్ విట్టోరియా డెసికా సినిమాలు చూస్తున్నప్పుడు ఒక డైరెక్టర్ గుర్తొస్తుంటాడు. అదెవరంటే భారతీరాజా.

నా డైరెక్టర్ జీవితానికి సరిపడేంత గ్రాసం భారతీరాజా.

అలాంటి భారతీరాజా దగ్గర సీతాకోకచిలుక సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్గా చేసి తర్వాత డైరెక్టరయిపోయేను.

చాలామంది జీవితంలో చాలా డబ్బు, చాలా ప్రతిష్ఠా సాధించేరు. ఇదిగో నేనిది సాధించేను. ఇలాంటివి చాలా సాధించేను.

*

భారతీరాజాగారికి ప్రాణమైన వారి తండ్రి పెరియమయ దేవర్గారు చనిపోయేరన్న వార్త ఇండస్ట్రీ అంతా తెలీడంతో చాలామందితోపాటు వెళ్లిన నేను ప్రఖ్యాత కవి వైరముత్తుగారి పక్కనే కూర్చున్నాను. ఆయన భారతీ రాజాగారి బంధువు. కాసేపటికి మౌంట్ రోడ్లో జెమినీ స్టూడియో వెనకున్న ఆయనిల్లు ఈ వచ్చే జనాల్తో నిండిపోయింది.

లోపల్నించి బయటికొచ్చిన భారతీరాజాగారు వచ్చిన జనాన్ని చూసి చాలా బాధపడ్డారు. ఎందుకంటే అది ఫేక్ న్యూస్. తండ్రి పెరిమయదేవర్ చనిపోలేదు. నాకైతే నాతో చాలా చనువున్న ఆయన్ని చూడ్డానికి భయమేసింది.

కొన్నాళ్లకి ఆయన తండ్రి నిజంగానే చనిపోయిన వార్త తెల్సింది.

ఆయన బాధపడ్డారో, బెంగపడ్డారో... నేను వెళ్లలేదు. ఆనాటినించి ఈనాటి వరకూ నేను వెళ్లి కలవలేదు. ఇక భవిష్యత్తులో కలుస్తానో లేదో నాకు తెలీదు.

*12 జూన్ 2019*

*ఇక ఎప్పటికీ కలవలేని భారతీరాజాగారికి*
*నివాళిగా ఈ వ్యాసం*


AERO
VILLAS
Presents
Telugu Times
BUSINESS EXCELLENCE
AWARDS 2026
Organizing Partner
Exclusive Media Partner
TV9 తెలుగు
TV9 తెలుగు USA
Saturday 25 July 2026
Washington DC
SEND YOUR NOMINATIONS TODAY
01 IT Technology
02 Pharma Manufacturing
03 Pharma - Distribution
04 Health care - Hospitals
05 Hotels Restaurants
06 Community Services
07 Business in Agriculture
08 Business in Education
09 Woman Entrepreneur
10 Manufacturing - Engg
11 Business in Cinema & Entertainment
12 Business in Asset Mgt
13 Real Estate- Land Development
14 Real Estate- Asset Mgt
15 IT Hardware
16 IT Start Up
17 IT Services
18 IT Support Services
19 Digital Transformation
20 Cloud Services
https://businessawards.telugutimes.net
ttbea@telugutimes.net
Community Partners
TANA
ATA
NATS
TTA
GTA
MATA
Telangana Development Forum


కథ

* సతీష్ చందర్

# బెంగ

నాన్న కూడా అమ్మే.

నిఖిలకు న్యూయార్క్ వెళ్లినరోజే ఈ రహస్యం తెలిసిపోయింది. వీడియో కాల్ చేస్తే చాలు. ఏడుపే ఏడుపు. పోటీపడి మరీ రాగాలు తీశారు. అమ్మకది మామూలే. కానీ నాన్నకు ఈ రాగజ్ఞానం ఎలా అబ్బిందో తెలియటంలేదు. అందుకోవటం అందుకోవటమే ఆరున్నర శ్రుతిలో అందుకున్నారు.






పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో పుట్టిన సతీష్ చందర్ దాదాపు 250 కథలు రాసారు. *సిగ్గు, చంద్రహాసం, వాలుచూపులు-మూతివిరుపులు, లవ్ ఎట్ డస్ట్ సైట్, మూడు ముడులు ముప్పై మూడు* కథాసంపుటాలు ప్రచురించారు. ఆరు కవితాసంపుటాలు, మూడు నవలలు, ఒక సాహిత్యవిమర్శ, ఒక నాటకంతోపాటు సామాజిక వ్యాసాలు, వ్యంగ్య రచనలతో మొత్తం ఇరవై తొమ్మిది పుస్తకాలు ప్రచురించారు. వివిధ పత్రికలకు సంపాదకులుగా పనిచేసారు. హైదరాబాద్‌లో జర్నలిజం కాలేజి నిర్వహిస్తున్నారు, గ్రేట్ ఆంధ్ర వారపత్రికకు సంపాదకులు. నివాసం హైదరాబాద్.

మొదటిరోజుకదా ఆమాత్రపు ఏడుపు దృశ్యాలు సహజంలే, అని సరిపెట్టుకుంది. వారం గడిచింది. నెల ముగిసింది. ప్రతీరోజూ అదే రాగం. అదే శ్రుతి. అదే లయ. ఏడుపును మించిన అంటువ్యాధి మరొకటి వుండదు. కాకపోతే, దగ్గరగా వున్నవాళ్లకి నెమ్మదిగానూ, దూరంగా వున్నవాళ్లకి వేగంగానూ సోకుతుంది. వేల కిలోమీటర్ల దూరంలో వుందేమో, తనకి ఇట్టే అంటేసు కుంటుంది.

ఏడుపే ప్రశ్న; ఏడుపే సమాధానం. 'తిన్నావా?'; 'తిన్నా.'

ఇండియాలో వుండే పేరెంట్స్ అంతా సమావేశమై, ఇదే ప్రశ్న అడగాలని ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారో ఏమో, ఏ తండ్రయినా, తల్లయినా ఇలాగే అడుగుతారు. ఇంకోలా అడగరు. పంపించింది చదువుకి కదా! చదివావా? అని అడగొచ్చు కదా! అడిగితే వాళ్ల సొమ్మేం పోతుందీ? లక్షల సొమ్ము పోగొట్టుకునే కదా, పిల్లల్ని అమెరికా పంపించేదీ! కొత్తగా పోయేదేముందీ?

నెల తిరక్కుండా తిరుగు ప్రయాణం. చదివేది ఎంత పేస్ యూనివర్సిటీ అయినా, నెల నెలలా గడవలేదు. అమెరికాలో కార్లూ, మెట్రోలూ, అన్నీ వేగంగానే తిరిగాయి. ఒక్క గడియారాలే మందకొడిగా కదిలాయి. చలికి వణికి చచ్చాయి కాబోలు. తొమ్మిది రోజులు సెలవులు. ఫ్లయిట్లూ, రైళ్లూ కలుపుకుని వచ్చిపోయే ప్రయాణానికి నాలుగున్నర రోజులు, పగటి నిద్రను రాత్రి నిద్రగా మార్చుకునే 'జెట్ లాగ్'కు మధ్యలో ఒకటిన్నర రోజూ పోగా మధ్యలో మిగిలేవి మూడు రోజులే. అందుకు ప్రయాణం ఇతరేతర ఖర్చుల ఖరీదు మూడు లక్షలు. నాన్న సిద్ధమయిపోయారు.

'డాడీ! మీ బెంగ ఖరీదు రోజుకు లక్షా?"

న్యూయార్క్‌లో అబుధాబి వరకూ వచ్చే ఇతిహాద్ ఫ్లైట్ ఎక్కి, మొబైల్‌ను ఫ్లైట్‌మోడ్‌లో పెట్టేముందు వీడియో కాల్లోనే అడిగింది నిఖిల.

"అబ్బే అరలక్షే! సగం బెంగ మమ్మీది కదా!"

నవ్వేశారు నిఖిలవాళ్ల నాన్న. నెల ముసురు తర్వాత ఎండకాస్తే ఆకాశం ఎలా వుంటుందీ? అలా వుంది ఆయన ముఖం. మరి అమ్మ ముఖం? చూడాలని పించింది కానీ, వీడియో కాల్లోకి రాలేదు. కిచెన్‌లో వుందేమో?

తన అర్థాంతరపు ప్రయాణానికి మూడు లక్షలంటే పాపం నాన్నకు ఆరు నెలల జీతం కదా– అనుకుంది. అబుధాబి చేరుకున్నాక, మళ్లీ హైదరాబాద్ ఫ్లయిట్ ఎక్కేలోపు షాపింగ్ చేయాలనుకుంది. తల్లిదండ్రులకు ఏమయినా కొని తీసుకు వెళ్లాలనిపించింది. కానీ, మళ్లీ అంతలోనే వాయిదా వేసుకుంది. ఆ ఖర్చు నాన్నకే పడుతుంది కదా– అని మానుకుంది. కనెక్ట్ ఫ్లయిట్‌లో తనకి ఐల్ సీటు వచ్చింది. కూర్చుని సమయం చూసు కుంది. తెల్లవారుఝాము నాలుగున్నర గంటలు. ఇంకా చీకటి విడిపోలేదు.

"పాపా! పక్కసీట్లోకి వెళ్తావా?"

పెద్ద గొంతు. పెద్దాయన గొంతు. ఎత్తుగా, దృఢంగా వున్నాడు. కింది నుంచి పైకి చూసింది. చెక్కిన కఠినశిలలా వుంది ముఖం. ఆయాసపడుతూ, బరు వయిన రెండు నల్లని బ్రీఫ్‌కేసుల్ని బలవంతాన కేబిన్‌లో పట్టిస్తున్నాడు. అప్పుడు సంకోచ వ్యాకోచాలు చెందిన ముక్కు రంధ్రాలు అతడి వయసును పట్టిచ్చాయి. డెబ్భైకి పైనే వుండవచ్చు.

'నో,' అనాలనే ఆలోచనే రాలేదు నిఖిలకి. 'విండో' సీటుకు జరిగింది. చీకట్లో బయిట చూసేదేముంటుంది? రన్వేను వెలిగించే విద్యుద్దీపాలను తప్ప. అతడూ భారంగా సీట్లో కూలబడ్డాడు. అతనే కాదు ఫ్లయిట్లో అందరూ చక్కబడ్డారు. క్షణాల్లో ఎయిర్‌క్రాఫ్ట్ టేకాఫ్ అయ్యింది.

"అమెరికా చదువా?"

"అవునంకుల్. మీరూ...?"

"అబుధాబీ ఉద్యోగం."

పొడిగా మొదలయింది సంభాషణ. ఈలోగా గొంతు తడిచేసుకునే అవకాశం అతనికొచ్చింది.

"ఎక్స్‌క్యూజ్ మీ సర్. మే ఐ సర్వ్ యూ ఎ డ్రింక్?" ఎయిర్ హోస్టెస్ వేగంగా మాట్లాడింది.

"విస్కీ?" అని ఆశగా అడిగిన అతను, పక్కనున్న నిఖిల ముఖం చూసి, "నో," అనేసి, మంచినీళ్లను ఎత్తి పోసుకున్నాడు.

"సెలవుమీద వస్తున్నావా? ఎన్ని రోజులుంటావ్ పాపా?"

పాపా అని పిలిపించుకోవటం ఎందుకనో నిఖిలకు నచ్చలేదు. "నా పేరు నిఖిల అంకుల్. మూడురోజు లుంటాను," అని అంది.

"మూడేరోజులా?" అని చిన్నగా నవ్వి, "నా పేరు సమాధానం," అన్నాడు.

ఈసారి నిఖిల కిసుక్కుమంది. "ఏమిటీ? సమాధానమా? ప్రశ్న కాదా?" అని పైకి అనేసింది కూడా.

ప్రశ్న అంటే ప్రశ్నతోనే వచ్చింది ఎయిర్ హోస్టెస్ మళ్లీ. "వెజ్? ఆర్ నాన్ వెజ్?"

'వెజ్,' అని నిఖిల, 'నాన్‌వెజ్,' అని సమాధానమూ, సమాధానాలిచ్చారు.

"సమాధానమా? ఇలా కూడా పెడతారా పేర్లూ...?" అని అంది నిఖిల తన ఫుడ్ ప్యాకెట్‌ను తాను అందుకుంటూ. అతని దగ్గర సమాధానం లేదు. అతడికి నచ్చని ప్రశ్న వేశానని గ్రహించి, తేరుకుని, "మీరు సెలవుమీదనే వస్తున్నారా? ఎన్ని రోజులు అంకుల్?" అని మాట మార్చింది.

"నెలరోజులే నికిలమ్మా!" అని బదులిచ్చి, తానూ తినటం మొదలుపెట్టాడు సమాధానం.

"లాస్ట్ టైమ్ ఎప్పుడొచ్చారూ?"

"రెండేళ్లయ్యిందమ్మా."

సమాధానమిచ్చిన సమాధానానికి నిఖిలకి కొద్ది సేపు మాట పడిపోయింది.

"మీదేవూరంకుల్?"

"మామిడిపేట."

నిఖిలకు నవ్వు రాబోయి ఆగిపోయింది. తుమ్ము రాబోయి ఆగిపోతే ఎలా వుంటుందీ? ఈ స్థితీ అలాంటిదే.

అనుమానం. కావాలనే తిక్కగా చెబుతున్నడేమో నన్న అనుమానం.

"మామిడితోట వుంటుంది. మామిడిపేట ఎక్కడ వుంటుంది?"

"ఉంటుంది తల్లీ! రైలుపట్టాలకు ఇటువైపు మామిడిపల్లి, అటువైపు మామిడిపేట."

'అంటే మీదీ... గోదావరి... ఐ మీన్... నర్సాపురం కాదుకదా...? మాదీ ఆ వూరే అంకుల్! శివాలయం వీధీ, కోవెల పక్కన, కార్నర్‌లో వుంటుంది, పాతకాలపు మేడ...' ఉత్సాహంలో ఒక్క డోర్ నెంబర్ తప్ప, కొరియర్ సర్వీస్‌వాళ్లకి కావాల్సిన వివరాలన్నీ చెప్పేసింది.

సమాధానం ఆనందపడలేదు, కనీసం యాంత్రి కంగానయినా 'ఓహో!' అని అనలేదు. నిఖిల ముఖంవైపు తేరిపార చూసి వూరుకున్నాడు.

మాటల్లేవ్. మధ్యలో ఎయిర్‌క్రాఫ్ట్ కుదుపులూ, 'ఎ లిటిల్ టర్బులెన్స్. ఐ రిగ్రెట్ ది ఇన్‌కన్వీనియెన్స్,' అన్న పైలట్ వివరణలూ తప్ప... అంతా పూర్తి నిశ్శబ్దం.

"నికిలమ్మా! మూడురోజులకోసం వచ్చేస్తున్నావ్... అమ్మానాన్నలమీద బెంగా?" నిద్రగొంతుతో ప్రశ్న వేశాడు సీటు వెనక్కి చేరబడి వున్న సమాధానం.

"యస్ అంకుల్. అవును. మీరు బెంగతోనే వస్తున్నట్టున్నారు. పిల్లలమీదా...? సారీ... మీకు గ్రాండ్ చిల్డ్రన్ కూడా వుండివుంటారు. వాళ్లమీదా...?"

"కాదు తల్లీ. అమ్మమీద," అంటూనే పూర్తి నిద్రలోకి జారుకున్నాడు.

కానీ అతడికి తెలియదు, ఆ మాటతో తాను నిఖిలను ఒక్కసారిగా దిగులులోకి తోసేస్తానని.

బయిల్దేరేముందు చేసిన వీడియో కాల్లోకి అమ్మ రాలేదు. ఎందుకంటే కిచెన్‌లో వుందన్నారు నాన్న. అంతే కాదు, తనకి ఫ్లైట్ టికెట్లు బుక్ చేసిన రోజు నుంచే, నాన్న ఒక్కరే ఫోన్‌లో మాట్లాడుతున్నారు. అమ్మ ప్రస్తావన చేస్తున్నారు కానీ, అమ్మచేత మాట్లాడించటం లేదు. అంటే... అమ్మకు ఈ రెండు మూడురోజుల్లో ఏదన్నా అయ్యిందా? అందుకే తనను రప్పించుకుంటున్నారా?

పేద్ద కుదుపు. పేద్ద టర్బులెన్స్. ముందు ఫ్లైట్‌కే అనుకుంది నిఖిల. కానీ పక్కన వున్న సమాధానం తొణకలేదు, బెణకలేదు. మంద్రస్థాయిలో గుర్రుపెడుతూనే వున్నాడు. అప్పుడర్థమయ్యింది అది కుదుపు కాదూ, తనకు మాత్రమే వచ్చిన వణకూ అని.

'అమ్మ అసలు వుందా?' మనసు క్రూరజీవి. లేకుంటే ఇంత దయలేని ఊహ చేస్తుందా? ఇండియాను వదిలేటప్పుడు ఎయిర్‌పోర్ట్ డిపార్చర్స్ గేట్ దగ్గరకు

మూడుసార్లు వెనక్కి వచ్చి, తాను హత్తుకున్న అమ్మ గురించే ఈ ఊహ. మూడోసారి వెనక్కి వెళ్లినప్పుడు మాత్రం, 'ఏడుస్తూ వెళ్లకూడదే, పిచ్చిమొఖమా?' అని కొంగుతో తన ముఖాన్ని తుడిచింది. అమ్మే పిచ్చిది. అమ్మ చేతుల్లోకి తన ముఖాన్ని తీసుకుని ఇలా తుడిచిందోలేదో, అలా తడిచింది. ఆ కన్నీళ్లు తనవి కావు అమ్మవి. లోకం మొత్తంమీద, ఏడవవద్దంటూ ఏడ్చేది ఒక్క అమ్మే కావచ్చు.


ఏం కాకూడదు. అమ్మకేం కాకూడదు.

కాల్ చేసేద్దామని మొబైల్ తీసింది. ఫ్లైట్ మోడ్! ఉలకదు. పలకదు. మొబైలే కాదు. పక్కనున్న సమాధానం కూడా అంతే. స్లీప్ మోడ్. ఉలకదు, పలకదు. విమానం హైదరాబాద్‌లో లాండ్ అయ్యేవరకూ కాల్ చెయ్యటానికిలేదు. ఏడ్చి ఏడ్చి ఊరుకుంది. మనసు అంతే. సాధుజీవిలా మారిపోయింది. ఇంకేంచేస్తుందీ? అమ్మకేంకాదులే అని నమ్మబలికేసింది. అలా పట్టిన కునుకునుంచి, ఫ్లైట్ ల్యాండింగ్ కుదుపుతో మెలకువ వచ్చింది.

"పాపా! ఈ ఎర్ర ఎయిర్‌బ్యాగ్ నీదేకదా?" నిలువెత్తు సమాధానం వేసిన ప్రశ్న. అప్పటికే లేచి ఫ్రెష్ అప్ అయిపోయినట్టున్నాడు. అవునన్నట్టు తలూపి, ఆయనతోపాటే ఎయిర్‌క్రాఫ్ట్ బయిటకొచ్చింది. అప్పుడు తెలిసింది. అది ఉదయమూ కాదు, మధ్యాహ్నమూ కాదూ అని. ఎయిర్‌పోర్ట్‌లో చెక్డ్ లగేజ్ కూడా బెల్ట్‌మీద నుంచి తీసేసుకున్నాక, నిఖిల కూడా ఫ్రెషప్ అయ్యింది. ఎయిర్ పోర్ట్ వెలుపల ఫుడ్ లౌంజ్‌లో 'బ్రంచ్' చెయ్యాలను కున్నారు. నిఖిల కూర్చుంది. సమాధానం ట్రే తీసుకుని వస్తున్నాడు. అప్పుడు కానీ గమనించలేదు ఆయన నడకలో తేడా వుందని. కుడికాలు తేల్చి వేస్తున్నాడు. దాంతో ట్రేలోని బర్గర్లు బుద్ధిగానే కూర్చున్నా, కోక్ టిన్స్ మాత్రం డాన్సు కొడుతున్నాయి.

"సారీ అంకుల్, అన్నీ మీచేతే మోయిస్తున్నాను," అనేసి, "మీ కాలికి ఏమయిందంకుల్?" అంటూ ట్రే అందుకుంది నిఖిల.

"కాలికి కాదు బుర్రకయ్యింది," సమాధానం ఇచ్చిన సమాధానం.



ఈ ప్రయాణం పుణ్యమా అని ఈ సమాధానాలకు నిఖిల కూడా అలవాటు పడింది. మరీ దెబ్బలు ఎక్కువ తిన్నవాళ్లతో ఇదే సమస్య. వాళ్ల అనుభవాలు అనుభవాల్లా వుండవు. పొడుపుకథల్లాగానో, ఎత్తిపొడుపు కథల్లాగానో వుంటాయి.

"యాక్సిడెంటా?" అని నిఖిల అడిగితే,

"కాదుకానీ, అలాంటిదే. అబుధాబీలోనే డ్రైవరుగా వుండేవాడిని. ఇప్పుడు పనిచేస్తున్న షేక్ దగ్గరే. హైవే మధ్యలో కారు ఆపమన్నాడు షేకు. బ్రేకు తొక్కు తున్నాను. కానీ వెహికిల్ ఆగటం లేదు. వెనక సీట్లో షేకు ఒకటే అరుపులు."

"బ్రేకు ఫెయిలయిందా?"

"ఫెయిలయ్యింది బ్రేకు కాదు, నా కాలు."

"ఇందాక బుర్ర అన్నారూ...?"

"అదే చెబుతున్నా తల్లీ! బ్రేకుమీద అడుగు వేసినా వెయ్యనట్టే వుంది. ఎందు కనుకున్నావ్? బ్రెయిన్‌లో ఫ్యూజు కొట్టేసింది. తర్వాత డాక్టర్ చెప్పాడు స్ట్రోక్ అని. ఇంజనాపి ఏదో మేనేజ్ చేశాననుకో. షేకు మాత్రం కుంటిగుర్రాన్ని ఏం చేసు కుంటాడూ...? స్టోర్స్‌లో సేల్స్ కౌంటర్ దగ్గర కూర్చోబెట్టాడు."

"దయగలవాడే!?" అంది నిఖిల.

"కాదు, తెలివిగలవాడు. నామీద నమ్మకం. షేకు దృష్టిలో నమ్మకమే అమ్మకం. ఒక్క దీనార్ జారిపోదు నేను కౌంటర్లో వుంటే," వివరించాడు సమాధానం.

"అంకుల్! మీరు గల్ఫ్ వెళ్లకముందు ఏం చేసేవారు? ఏం చదువుకున్నారు?" ఊహించని సమాధానాలు ఆసక్తిగా వున్నాయో యేమో, రెండు ప్రశ్నల్నీ జమిలిగా వేసేసింది నిఖిల.

"తుపాకులు తుడిచేవాడిని. అందుకు పది కూడా చదవక్కర్లేదు. అయినా చదివేశాను."

సమాధానమిచ్చిన ఈ లఘుసమాధానాలకు ఆమె తుపుక్కున నవ్వింది. కిసుక్కున నవ్వటం చేతకాక కాదు. కోక్ గుటక వేస్తున్నప్పుడే నిఖిలకు నవ్వొచ్చింది.

"సిపాయి... సిపాయి అంటారు కానీ, అతడు ఎప్పుడూ తుపాకిని తుడుస్తూనే వుంటాడు. ఎప్పుడోకాని పేల్చడు. యుద్ధాలు ఊరికే రావుకదా. వస్తే కనక, ముందు పోయేది అతడే. నేనూ అంతే. తక్కువ యుద్ధాలతో రిటైరయ్యాను."

తర్వాత ప్రశ్న నిఖిల అడక్కపోయినా చెప్పుకు పోతున్నాడు సమాధానం.

"అయితే మీరు ఆర్మీలో చేరింది ఇష్టంతో కాదా?" నిఖిల అడక్కుండా వుంటుందా? అడిగేసింది.

"కాదు, కష్టంతో. నాన్న పొలం దున్నుతూ పోయాడు. ఆయనా నాలాగే అవిటి వాడు. నాకు కుడికాలయితే. ఆయనకు ఎడమకాలు. అవిటితనం ఎలా వచ్చిందంటే...?"

"ఆయన కూడా గల్ఫ్ వెళ్లాడా?" చెప్పేవరకూ ఆగలేక, మధ్యలో అడిగేసింది.

"బాగా ఊహించావు. అప్పుడు రంగూనే గల్ఫ్."

"కాలెందుకు దెబ్బతిందీ? ఏం పనిచేసేవాడూ?"

"ఇటుకలు!"

"చేసేవాడా?"

"కాదు, మోసేవాడు. తర్వాత పేర్చటం నేర్చాడు. ఇళ్లు కట్టటం వచ్చేసింది. అప్పుడే జరిగింది."

"ఏమిటీ యాక్సిడెంటా?"

"కాదు, ఆపరేషన్. ఆపరేసన్కు మత్తెందికిత్తారో అప్పుడే తెలిసిందిరా సంటోడా- అని మా నాయన చాలాసార్లు చెప్పేవాడు. తను కడుతున్న ఇంట్లోనే ఫుల్‌గా తాగి పడుకున్నాడు. మధ్యలో మెలకువొచ్చేసరికి, ఎడమకాలు కనపడట్లేదు. ఏంట్రా... అని వెతుక్కున్నాడు. అప్పటికే అది కొండచిలువ నోట్లో వుంది. మా నాయన నడుముకి ఎప్పుడూ కత్తి వుండేది. దాని నోటి నుంచి నడుము వరకూ... బ్యాగు జిప్పు తీస్తామే... అలా కోసి, తన కాలు తను తీసుకున్నాడు. అప్పటికే అది చప్పరించాల్సినంత చప్పరించేసింది. అంతే. ఆ తర్వాత ఆ కాలుని ఎప్పటికీ ముడవలేకపోయాడు. కాలు ముడవ లేనోడు ఇళ్లేం కడతాడని... ఏకంగా ఇంటికే పంపించేశారు. ఇండియా వచ్చేశాక వ్యవసాయం మొదలెట్టాడు. ఆయన పిచ్చిగానీ. కాలు ముడవలేనోడు పొలం ఎలా దున్నుతాడు? కాడిలాగే దున్నకు కూడా లోకువయ్యాడు. దమ్ము చేస్తూ బురదలో పడిపోతే, దున్నలు తొక్కేశాయి. ఆయన పోయాక, నేనెక్కడికి పోవాలి? అందుకే ఆర్మీకి



పోయాను. పాపం అమ్మ! నాయన పోయినప్పుడు కూడా అంత ఏడుపు రాలేదు. రైల్వేస్టేషన్ పక్కనే కదా మా ఇల్లు...? ఆర్మీలో సెలక్టయ్యాక, సర్టిఫికెట్ల కోసం మా వూరొచ్చాను. చెప్పా చెయ్యకుండా వూరు వదలి అప్పటికి పదిరోజులయ్యింది. రైలుపట్టాలకు ఆమడదూరంలో చింత చెట్టు వుంది. అక్కడే అమ్మ కూర్చుండిపోయింది, 'నా కొడుకు తిరిగొస్తాడూ,' అని. నేను రైలు దిగాక దూరం నుంచి అమ్మను చూశాను. కానీ కనపడకుండా దాక్కొంటూ, వూళ్లోని టేలర్ హైస్కూలుకు వెళ్లి, సర్టిఫికెట్లు తెచ్చుకుని, సాయంత్రం బండి ఎక్కుదామని స్టేషన్‌కు వచ్చాను. అమ్మ అలాగే కూర్చుని వుంది. అప్పుడు మాత్రం నాకు ఏడుపాగలేదు. అయినా ఊపిరి బిగ బట్టినట్టు, ఏడుపును అదిమిపట్టాను. ఈలోగా పెద్ద భూతంలా వచ్చింది రైలింజను. స్టీం ఇంజన్లు కదా, పెద్ద పెద్ద కూతలు పెట్టేవి. వాటి చప్పుడులో కలుస్తుంది కదా– అని బావురుమన్నాను."

ఇంకా చెప్పుకుపోయేవాడేకానీ, వింటున్న నిఖిల ముఖంలో ఆందోళన కనిపించి మధ్యలో ఆగి, 'ఏమిటి అన్నట్లు' ఆమెవైపు చూశాడు.

"మమ్మీ. మమ్మీతో మాట్లాడాలి. వీడియో కాల్ చేసిన ప్రతీసారీ డాడీయే మాట్లాడుతున్నారు. మమ్మీకే మయ్యిందో... మూడు లక్షలు ఖర్చుపెట్టి మరీ నన్ను రప్పిస్తున్నారు. పైకి బెంగ అంటున్నారు కానీ, నాకెందుకో సందేహంగా వుంది. అమ్మకు... ఛ...ఛ...! అలా జరగదు. జరక్కూడదు. ఒక్క నిమిషం అంకుల్!" కళ్లు తుడుచుకుంటూ మొబైల్ చెవి దగ్గర పెట్టుకుని కాస్త దూరం వెళ్లింది.

సమాధానానికి నిఖిల మాట్లాడుతున్న దృశ్యం కనిపిస్తోంది కానీ, మాటలు వినిపించటంలేదు. కొద్ది సేపటికి తేరుకున్నట్లు ఆమె కదలికలనుబట్టి సమాధానం పోల్చుకున్నాడు. అంతలోనే ఆమె కాస్త వంగి మరీ నవ్వింది. అలా నవ్వుకుంటూనే సమాధానం కూర్చున్న టేబుల్ దగ్గరకు వచ్చింది.

"ఇంతా చేసి... మౌనవ్రతం అంట అంకుల్. నేను క్షేమంగా రావాలని ఈ వ్రతం చేస్తోందట మమ్మీ. డాడీకసలే సైగలు అర్థంకావు. కానీ మమ్మీ ఆయన్ని వాటితోనే వేధిస్తోంది. నేను ఇంటికి వెళ్లాక కానీ మాట్లాడదట," నిఖిల చెప్పుతూ నవ్వింది; నవ్వుతూ చెప్పింది.

సమాధానం మాత్రం నవ్వలేదు. పైపెచ్చు తన డాడీ మాటల్ని శంకించినట్లు ముఖం పెట్టాడు.


ఇక ఆ తర్వాత హైదరాబాద్ సిటీకి ఎవరికి వాళ్లు వెళ్లి, ఎవరి షాపింగులు వారు చేసుకుని, ముందుగా అనుకున్నట్లుగా, రాత్రి అయ్యేసరికి సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకుని, టీటీఈని మంచి చేసుకుని, ఒకే 'సెకండ్ ఏసీ బోగీలో' సీట్లు వచ్చేలా చూసుకున్నారు.

సమాధానం వుందని తెలిస్తేనే ప్రశ్న పుట్టుకొస్తుంది. లేకుంటే అది ప్రశ్న ఎందు కవుతుంది? మహా అయితే 'చిలుక ప్రశ్న' అవుతుంది, అంతే. సమాధానం ఎదురుగా వున్నాడేమో, నిఖిల మళ్లీ ప్రశ్నలు కురిపించింది.

"మీ అమ్మ చింతచెట్టు నుంచి తర్వాతయినా వెళ్లారా?"

"నీకు తెలుసా? ఆమెకు చింతచెట్టే నివాసం. వండుకుతిని పడుకోవటానికే ఇల్లు. తెల్లవారిందో చింతచెట్టు కిందకే వస్తుంది. పొద్దున్నే తొమ్మిదిగంటలకు దిగిన చిట్టచివరి పాసింజరు కనుమరుగయ్యే వరకూ అక్కడే కూర్చుంటుంది. ఇది ఇప్పటి విషయం కాదు. ఆమె మా నాయన్ని కట్టుకున్నప్పటినుంచీ అంతే. ఆమెకు కావలసిన వాళ్లెప్పుడూ దేశాలు పట్టే తిరుగుతుంటారు. నాయన రంగూన్ వెళ్లిపోయాడు. నేనన్నా దేశంలో వుంటాననుకుంది. నేను సైన్యంలో చేరి సరిహద్దు వరకూ వెళ్లిపోయాను. నాకు పెళ్లాయ్యాక సెలవుమీద వచ్చిన నెల్లాళ్లే నా భార్యతో కాపురం. అలా పుట్టిన నా కొడుకులిద్దరంటే కూడా నా తల్లికి ప్రాణం. మనుమ లయినా ఇంటిపట్టున వుంటారంటే... వాళ్లూ అంతే. ఒకడు కువైట్‌కూ, ఇంకొకడు కతార్‌కీ."

"ఎందుకలా?" అడిగేసింది నిఖిల.




“ఎందుకేమిటి? ఊరవతలవాళ్లంకదా? ఊళ్లో మాకు పనులుండవు. దేశాలు దాటాల్సిందే. దిక్కులు దాటాక మాత్రం ఏం పనులుంటాయి? అన్నీ దిక్కు మాలిన పనులే. మగాళ్లయితే కూలీలూ, డ్రైవర్లూ. ఆడాళ్లయితే పనిమనుషులూ, ఆయాలు.” సమాధానం ఈ సమాధానం ఇస్తున్నప్పుడు గొంతు జీరబోయింది.

రైలు కుదుపు ఊయల ఊపుగా మారిందేమో, కంటిమీదకు కునుకు వాలింది ఇద్దరికీ. ఎదురుబదురు లోయర్ బెర్త్‌లమీద ఎవరి బెడ్‌రోల్స్ వారు పరుచుకుని, లైట్స్ ఆఫ్ చేసుకుని పడుకున్నారు.

“అంకుల్! మీకు తెలుసా? ఇంటికి వెళ్లితే, ఇప్పటికీ మంచంమీద అమ్మా, నాన్న మధ్యలో పడుకుంటాను. నిద్రలో ఎవరిమీదయినా నేను కాలు వెయ్యవచ్చు. ఛాయిస్ ఈజ్ మైన్...! మీ పిల్లలూ అంతేనా?” అంది నిఖిల నిద్రలోకి జోగుతునే.

“లేదు తల్లీ! నా పిల్లల్నే కాదు. నా మనవల్ని కూడా పక్కలో వేసుకోను. బెంగపడతారు. చూసిన బెంగ కన్నా, తాకిన బెంగ పెద్దది. మిలిట్రీనుంచి సెలవు కొచ్చినప్పుడు నా పెద్దకొడుకు నా పక్క వదిలేవాడు కాదు. నేను వెళ్లిపోయిన నెల వరకూ నిద్రలో లేచి తలుపు తీసుకుని వచ్చేవాడట. అంతేకాదు, ‘నాన్నా, ఒంటేలు ఎంతసేపు పోసుకుంటావ్. బేగే రా,’ అని అరుస్తూనే వుండేవాడట. అందుకే వున్నది కొన్ని రోజులయినా ఎవర్నీ దగ్గరికి తీసుకోను. ఒకప్పుడు మమ్మల్ని ఊళ్లోవాళ్లెవరూ తాకేవారు కాదు. ఇప్పుడు మా కడుపున పుట్టినవాళ్లనే మేం తాకటానికి లేదు. వాళ్లది అసహ్యం. మాది భయం.”

ఈ మాటలు చెబుతున్నప్పుడు సమాధానానికి రెప్పలమీదకు వచ్చిన నిద్ర కూడా రెక్కలు కట్టుకుని ఎగిరిపోయింది కాబోలు.

“పొద్దున్నే మీ అమ్మగారిని చింతచెట్టు కింద చూడవచ్చా అంకుల్?” దాదాపు పూర్తిగా నిద్రలోకి జారుకుంటూ అడిగింది.

నర్సాపురం స్టేషన్ ఎప్పుడొచ్చిందో తెలీదు. అందరూ దిగుతున్నారు. సమాధానం ఫ్లయిట్లో ఎలా నోరు తెరచి గుర్రుపట్టాడో, అలాగే పడుతున్నాడు.

“అంకుల్ లేవండి. చింతచెట్టు... సారీ నర్సాపురం వచ్చేసింది,” అంటూ అతని భుజాన్ని తాకబోయి ఆగిపో యింది నిఖిల. అంతలోనే లేచి, వేగం వేగంగా టాయి లెట్‌కు వెళ్లి వచ్చి, సామాను దించటానికి ప్రయత్నించే లోగా మామిడిపేట వాళ్లు వచ్చేశారు. ‘బాయ్యా,’ అని ఒకళ్లూ, ‘మాయ్యా,’ అని మరొకళ్లూ, ‘తాతియ్యా,’ అని ఇంకొకళ్లూ వచ్చి, ‘మాకేం తెచ్చావ్,’ అంటూ బ్యాగేజి అంతా దించేస్తుంటే, నిఖిల ముచ్చటగా చూసింది. తెలియకుండా వాళ్లనే వెంబడించింది. పట్టాలు దాటింది.

“జాగ్రత్త తల్లీ!” అని సమాధానం వెనకనుంచి అంటూ, ‘అదుగో చూడూ, అదే చింతచెట్టు,” అని ఆమెకు వేలెత్తి చూపించాడు.

ఆశ్చర్యం! చెట్టుకింద ముసలి అవ్వ! తెల్లని చీర కట్టుకుని తెల్లని కుర్చీలో కూర్చుని వుంది. అంతే తెల్లని ముగ్గుబుట్టలాంటి జుట్టు. చిత్రం! నిలబడటానికి వాడే ఊతకర్రను, కూర్చుని కూడా పట్టుకునే వుంది. ఎందుకో ఆ క్షణంలో సమాధానం ముఖం చూడాలనిపించింది నిఖిలకు. ఎందుకంటే, ఇప్పుడు వెయ్యటానికి నిఖిల దగ్గర ప్రశ్న ఏమీలేదు. అతడి ముఖంమీద పొద్దుపొడుపు ఎండపడింది. ఆనందం కోసం వెతుకులాడింది నిఖిల. ఎప్పుడో చెక్కేసిన శిల్పానికి కొత్తగా అనుభూతులెక్కడ నుంచి వస్తాయి? ఎప్పటిలాగే వుంది సమాధానం ముఖం. చింతచెట్టు దగ్గరకు వచ్చాక, మెట్లలా వేసిన రాళ్లను ఎక్కి, చింతచెట్టున్న గట్టు ఎక్కింది నిఖిల.

అవాక్కయ్యింది. ఆ తెల్లని ఆకారం అమ్మ కాదు. ఉత్త బొమ్మ. సిమెంటుతో చేయించి, తెల్లరంగు వేసిన బొమ్మ. నిజానికి నిఖిలకు ఇప్పుడుకదా ప్రశ్న పుట్టుకురావల్సిందీ? కానీ మాటలతో ఆమె ప్రశ్నను నిర్మించలేకపోతోంది. సమాధానమన్నది వేసిన ప్రశ్నకే కాదు, వెయ్యాలనుకున్న ప్రశ్నకూ వుంటుంది.

“మా అమ్మది కూడా మౌనవ్రతమే. పాతికేళ్ల నుంచి చేస్తోంది,” అని మధ్యలో ఆగిన సమాధానం, బొమ్మ చేతిలోని ఊతకర్ర పట్టుకుని జారుతూ చతికిలబడ్డాడు. ఆ కర్రను నిమురుతూ బొమ్మ ముఖాన్ని చూస్తూ, “అమ్మ చావుకి రాలేకపోయాను. అబుధాబీ నుంచి రావటమంటే ఖర్చుకదా! ఆ డబ్బుతో మా కుటుంబం ఆర్నెల్లు బతికేస్తుంది. తర్వాత ఏడాదికి షేకు నన్ను ఇండియాకు వదిలాడు. అప్పుడే అమ్మ బొమ్మ ఇలా చేయించాను. ఎక్కడికన్నా వెళ్లేటప్పుడు అమ్మలు ఎదురువస్తే మంచి జరుగుతుందంటారు కదా? నాకు అలా కాదు. నేను ఎక్కడనుంచి వచ్చినా అమ్మ ఎదురుచూడాలి. అందుకే ఇలా,” అని బొమ్మ కాళ్లమీదకు ఒరిగాడు సమాధానం.

“నిఖీ!”

అమ్మ మాట్లాడింది. నిఖిల తల్లి మాట్లాడింది. మౌనవ్రతం వీడింది. రైలు పట్టాల అవతల నుంచి ఆమె కేకలు. ఎవరి బతుకులు వారికున్నప్పుడు, ఎవరి బెంగలు వారికుండవా?



Shanta Aitha
REALTOR®
SRES MLS
United Real Estate
908-727-0902
484-367-7727
ShantaRealtor@gmail.com
www.Serenity-Realty.com
150 Allendale Rd.
King of Prussia, PA 19406
Each Office Independently Owned and Operated

జ్ఞాపకాలు

# నాన్న - నది

❖ ఎ. జగన్నాథశర్మ

గుంప, గుంపస్వామి, సోమేశ్వరరావు, సోమశేఖర రావు, సోమేశ్వరి మొదలైన పేర్లు అగ్రహారంలో కొల్లలుగా వినవస్తాయి. దానికి కారణం... అగ్రహారానికి దగ్గరలోనే గుంపక్షేత్రం ఉండడం. సోమేశ్వరుడు కొలువై ఉన్నాడక్కడ. నాగావళీ, జంఝావతీ నదులు అక్కడ సంగమిస్తాయి. ఇప్పటి సంగతి నాకు తెలియదుగాని, నా చిన్నప్పుడు ఆ నదుల సంగమం చూడముచ్చటగా ఉండేది. మోకాళ్ల లోతున జంఝావతి ప్రవహిస్తూ ఉంటే... నడుం లోతున నాగావళి ప్రవహించేది. వర్షా కాలంలో దూకుడుగా ఉన్నా మిగిలిన కాలాల్లో ఆ నదులు రెండూ నిమ్మళంగా ఉండేవి. వెల్లువగా విరిసేవి.

నీటినేకాదు, నదులు జీవితాలను కూడా ప్రవ హింపజేస్తాయి. దానికి ఉదాహరణ మా నాన్నే! మా నాన్నకి గుంపసంగమం చాలా ఇష్టం. పొద్దుననగా సైకిల్ మీద గుంపకు చేరి, మధ్యాహ్నం వరకూ అక్కడే ఉండి కాలకృత్యాలన్నీ తీర్చుకుని, అగ్రహారానికి చేరుకునే వాడు. అమ్మపెట్టిన నాలుగు చీవాట్లు సహా భోజనం చేసి పడుకునేవాడు. సాయంత్రం లేచి, సుద్దులు చెప్పేవాడు.

నదిలా బతకడం నేర్చుకోవాలి! అడ్డంకులు వస్తాయి. వస్తే దారి మార్చుకుని, ప్రయాణించాలి అని నవ్వేవాడు. జీవితం నదిలాంటిది. దాని మానాన దానిని ప్రవహింపజెయ్యాలి, అంతేగాని, దానికి అడ్డంకులు ఏర్పరిచి, ప్రమాదాలు కొనితెచ్చుకోకూడదు అనేవాడు. నాన్న చెప్పేవన్నీ పెద్దమాటలు. మేము చిన్నపిల్లలం. మాకవి అర్థం అయ్యేవికావు. కాని అమ్మకి అర్థమయ్యే వేమో! చాల్చాలు! సూక్తులు ఆపండి అనేది. నాన్నని కోపంగా చూసేది. నాన్న ఆస్తిపాస్తులన్నీ అక్కడే... ఆ నది ఒడ్డునే చీట్లపేకలో పోయాయట! పేకాటంటే పిచ్చటనాన్నకి. ఆ పిచ్చిలోపడి, తోటలూ, దొడ్లూ పోగొట్టుకున్నాట్ట. పోగొట్టుకుని ఇప్పుడిలా పేదరికాన్నీ, రైసుమిల్లులో గుమాస్తాగిరినీ కౌగిలించుకున్నాట్ట! నాన్నంటే అమ్మకి అందుకే కోపం.

పదవతరగతిలోనే నేను కథలు రాయడం ప్రారం భించాను. రాసిన ప్రతి కథా నాన్నకి, నాగావళి నది ఒడ్డునే కూర్చుని వినిపిస్తూ వచ్చాను. ఏ కథకీ బాగుం దన్న కితాబు లేదు ఆయన దగ్గర నుంచీ. పైగా నదిని అర్థం చేసుకోవాలంటే... అందులోకి దూకాలిరా! అలాగే కథ నదిలాంటిది. దానిని ఆనందించాలన్నా, అనుభ వించాలన్నా అందులో ఈత కొట్టాలనేవారు. ముందు బాగా పుస్తకాలు చదువు. తర్వాత వ్రాయి అనేవారు. విశాఖపట్నం. విజయవాడ వెళ్లేటప్పుడు కథల పుస్తకాలు కొని, తెచ్చిచ్చేవారు. అప్పుడే నేను శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారినీ, మల్లాది రామకృష్ణశాస్త్రిగారినీ చదివాను. శ్రీపాదవారి వచనం, శాస్త్రిగారి శైలీ నన్ను బలే ఆకట్టు కున్నాయి.

నేను ఇంటర్‌లో ప్రవేశించాను. నాన్నగారితో స్నేహం ఎక్కువయింది. ఇద్దరం సైకిళ్ల మీద గుంపకు వేకువనే వెళ్లి, కాలేజీ టైంకల్లా వచ్చేసేవాళ్లం. తొలి సంధ్యలో నదుల సంగమంలో స్నానించడం అద్భుతంగా ఉండేది. అదీ శీతకాలంవేళ చలిచలిగా, సరదా సరదాగా ఉండేది. ఆసరికి నావి రెండు మూడు కథలు అచ్చ య్యాయి. వాళ్లూ వీళ్లూ బాగుందని మెచ్చుకున్నారు కూడ. ఆ వివరాలు నాన్నకి చెప్పి, నా కథలు పొగడనిది మీరొక్కరే అనేవాణ్ణి. కీర్తి నది లాంటిదిరా! అది తేలికైన వాటినే మోసుకొస్తుంది. బరువైనవాటిని ముంచేస్తుంది. కనిపించనీయదు అనేవారు. నా నెత్తిమీద మెత్తగా మొట్టి, ఈదుకుంటూ వెళ్లిపోయేవారు.

ఇంటర్ ముగిసింది. నేను డిగ్రీలో జాయి నయ్యాను. స్నేహితులతో కలసి గుంపకు వెళ్లేవాణ్ణప్పుడు.



సైకిళ్లమీద ప్రయాణిస్తూ రోడ్డుమీద రాలిన కోటిలింగాల పువ్వులను ఏరేవాణ్ణి. గుంపస్వామిని ఈ పూలతో పూజిస్తాను అనేవాణ్ణి. ఆ పువ్వులతో నేను గర్భగుడిలో ప్రవేశిస్తే, అప్పటికే అక్కడ చేపలను వండి, స్వామికి నైవేద్యంగా పెట్టేవారెవరో! దాంతో గర్భగుడి అంతా చేపల కంపు కొట్టేది. ఆ కంపులో కోటిలింగాల పువ్వులను స్వామి కొప్పున ఉంచడం నాకెందుకో నచ్చేది కాదు. తెచ్చి వాటిని నదిలో వదిలేవాణ్ణి. పువ్వులు పడవల్లా ప్రయాణించేవి. పూజ పడవలాంటిది. పడవను మార్చగలవుగాని, నదిని మార్చలేవు అన్నట్టుగా నవ్వేవవి. డిగ్రీ, భాషాప్రవీణ ముగించి, వృత్తిరీత్యా హైదరాబాద్‌కి వెళ్తున్నప్పుడు, నాన్నని చూసి, కళ్లు చెమర్చుకున్నాను. నా బాధ అర్థం చేసుకున్నారాయన. 'జీవితంలో ఎటువంటి హామీలు ఉండవురా! అలాగే ఎలాంటి నిర్ణయాలు కూడా ఉండవు. జీవితం నదీ ప్రవాహంలాంటిది. అది ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. వెళ్లిరా,' అన్నారు. ఆశీర్వదించి, పంపారు.

అయిదారేళ్ల తర్వాత నాన్నగారు చనిపోయారు. వారి అస్థికలు నిమజ్జనం చేసేందుకు కుటుంబసభ్యులంతా కాశీకి వెళ్దామన్నారు. గంగలో కలుపుదామన్నారు. నేను వద్దన్నాను. నాన్నకి గుంప అంటే ఇష్టం కదా, అక్కడే నిమజ్జనం చేద్దామన్నాను. ఒప్పించాను ఆఖరికి. నాన్నగారి అస్థికలు గుంపలో నాగావళీ, జంఝావతీ సంగమంలోనే నిమజ్జనం చేశాం. కోటిలింగాలు, మందారపువ్వులసహా నాన్నగారి అస్థికలు నదిలో జారవిడిచాం. పువ్వులు ప్రయాణించి కనుచూపు మేరదాటిపోయాయి. కనిపించలేదిక. నేను ప్రయాణిస్తున్న పడవ కనుచూపుమేర దాటిందంటే అర్థం, నా ప్రయాణం ముగిసిందనికాదు. అక్కడ నది వంపు తిరిగిందని అర్థం చేసుకో! ఉంటానురా కంఠా! అన్న నాన్న మాటలు చెవిలో గుసగుసగా వినవచ్చాయి. జలదరించిపోయాన్నేను. చేతులు జోడించాను. నాన్నకీ, నదికీ నమస్కరించి, కుదుటపడ్డాను. 'కంఠా' అన్నది నా ముద్దు పేరు. ఆ పేరుతోనే నాన్న నన్ను పిలిచేవారు.



## పుస్తక సమీక్ష

* కొల్లూరి సోము శంకర్

# మూడు రంగుల బ్రతుకు గాలిపటం డోరేదార్




**డోరేదార్**
**కథలు**
**మధు పెమ్మరాజు**
**ప్రతులకు**
**www.telugubooks.in**
**amazon.in**
*వెల:* $ 10

సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేసే మధు పెమ్మరాజు అమెరికాలోని హ్యూస్టన్‌కి సమీపంలోని కేటీ నగరంలో నివసిస్తున్నారు. హైదరాబాద్‌లో పెరిగారు. వీరి డోరేదార్ కథా సంపుటిలోని ఈ కథల్లో రెండు సంస్కృతులు ద్యోతకమవుతాయి. ఇక్కడి మనుషులు, అక్కడి మమ కారాలు, ఇక్కడి పద్ధతులు, అక్కడి విధానాలు ఒక్కోసారి కలిసిపోయి ఒక్కోసారి విడిపోతూ పాఠకుడు ఈ కథలని తనవిగా భావించేలా ఉంటాయి. ముఖ్యంగా ఇవి దిగువ మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వారి కథలు.

ఈ పుస్తకం నన్ను ప్రధానంగా ఆకర్షించడానికి కారణం జీవితంలో మూడు ప్రధాన దశలనూ అద్భు తంగా ఒడిసిపట్టిన కథలున్నాయి. జీవితంలోని అన్ని పార్శ్వాలు– కవులకు, కథకులకు ఇతివృత్తాలవుతాయి. స్వీయ అనుభవాలు కొన్ని, ఇతరుల జీవితాలలో అత్యంత సమీపం నుంచి గమనించినవి కొన్ని, అక్కడక్కడా విన్నవి కొన్ని – ఉద్వేగాలని కలిగించి, సాహితీప్రక్రియగా మారుతాయి. ఈ పుస్తకంలోని కథలన్నీ అలాంటివే!!

సంక్రాంతి పండుగ రోజుల్లో పిల్లలకి గాలిపటాలు ఎగరేయాలని ఎంతో కోరికగా ఉంటుంది. గాలిపటాలు కొనుక్కోలేని వారు మిత్రుల గాలిపటాలను కాసేపు ఎగరేసి తృప్తిపడతారు. మరికొందరు మిత్రుల చరఖాలు పట్టుకుని తామే ఎగరేసిన ఆనందాన్ని పొందుతారు. డోరేదార్ కథలో రచయిత రాసిన 'జీవితం ఒకరికి అతిగా వడ్డించిన వెండి కంచం, మరొకరికి ఖాళీ అతుకుల విస్తరి' అనే వాక్యం ఎందరికో తమ బాల్యాన్ని, వర్తమానాన్ని గుర్తు చేస్తుందనడంలో సందేహం లేదు.

పెద్దల కన్నా బాగా కొన్నిసార్లు తోటి మనిషి కష్టాలని పిల్లలే సరిగ్గా అర్థం చేసుకుంటారు. తమకు వీలైన సాయం చేస్తారు. పిల్లలకి చెప్పే పద్ధతిలో చెప్తే చక్కగా అర్థం చేసుకుంటారు. ఊరికే భయపెడితే, బెదిరి పోతారు, లేదా ఎదురుతిరుగుతారు. *బౌండరీ దాటిన బాలు, నవ్వే ఏనుగు బొమ్మ* కథలు మనల్ని బాల్యంలోకి నడుపుతాయి.

సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాల్లో ఒత్తిడి, లేఆఫ్స్ కలిగించే అభద్రత ఇటీవలి కాలంలో అందరికీ అనుభవంలోకి వస్తున్నాయి. కానీ రచయిత 2015 నాటి నుంచే ఈ రంగంలో ఎంత ఒత్తిడి ఉందో, ఉద్యోగులు వర్క్‌నీ, ఫామిలీనీ బాలెన్స్ చేయలేక ఎంతలా నలిగి పోతుంటారో చెప్పారు ఇనుప తెర కథలో.

'కంపెనీ ఆటోమేషన్ ఇన్నోవేషన్ అంటోంది..', 'కంపెనీ ఔట్ సోర్సింగ్ అంటోంది' అంటూ మొదటి రెండు పేరాల్లోనే ఇప్పుడు ఐటి వాళ్లు అనుభవిస్తున్న భయాన్ని/దుస్థితిని కళ్లకు కట్టారు రచయిత చీకటి నీడలు కథలో. ఓ పెద్ద ఐటి కంపెనీ 30వేల మందిని లేఆఫ్ చెయ్యడం, వారు చాలా సీనియర్ హోదాలలో ఉండడం ఇప్పుడు మనం చూస్తున్నాం. ఈ అనుభవాన్ని రచయిత 2015లో గ్రహించారు. తనతో పనిచేస్తున్న ఒక్కొక్క కొలీగ్ మాయమవడం, నెమ్మదిగా ఫ్లోర్ ఖాళీ అవడం చూసి బాధపడతాడు, కొలీగ్స్‌ని తలచుకుంటాడు, చివరికి తను కూడా సామాన్లు సర్దుకుని బయడకి నడుస్తాడు జో. 'చీకటి నీడలు' అని ఈ కథకి పేరు పెట్టడం ఔచితీమంతంగా ఉంది. నీడ ఎప్పుడూ నల్ల రంగులోనే ఉంటుంది. కానీ వెలుగు ఉంటేనే కదా నీడ కనిపిస్తుంది.



దంపతుల విషయంలో ఎప్పుడూ ఒకరి వెర్షన్ మాత్రమే విని ఓ అభిప్రాయానికి రాకూదని హెచ్చరిస్తుంది ఫైండింగ్ డోరీ కథ. మనుషుల ప్రవర్తనలో వచ్చే మార్పులని పట్టించే చక్కని వాక్యాలున్నాయీ కథలో.

ఎంతో గొప్పగా ఊహించుకుని అమెరికా వచ్చి చదువుకుంటూ, డబ్బు సంపాదించడానికి రకరకాల పనులు చేసే విద్యార్థుల వెతలను ఆడ్ జాబ్ కథ చాటుతుంది.

ఎత్తరుగుల ఇల్లు కథ ఊరివారికి అన్ని విధాలుగా అండగా ఉండి, ఉమ్మడి బాగు కోసం తపించిన రామం గారి గురించి, ఆయనలా పేరు తెచ్చుకోవా లన్న ఆశతో తప్పటడుగులు వేసి, పతనమైన ఆయన మనవడి గురించి చెబుతుంది.

వయసుడిగిపోయి, మరణానికి చేరువ అవుతున్న జేనీ అనే వృద్ధురాలు, స్వస్థత కేంద్రంలో చేరడానికి టాక్సీ మాట్లాడుకుంటుంది. టాక్సీ ప్రయాణంలో జీవనయాత్ర లోని ప్రతి మజిలీని రివైండ్ చేసుకుంటూ, పురాస్మృతులను హృదయంలో నింపుకుంటూ, చివరగా, వెళ్లాల్సిన చోటుకి చేరుతుంది ఆఖరి మజిలీ కథలో.

అమెరికాలోనూ తెలుగువారి మధ్య కులం ప్రధానమైపోవడాన్ని పాత్రాభినయం కథ చెబుతుంది. జనాలని మోసం చేద్దామని చూసిన ఓ బిల్డర్, తాను కట్టిస్తున్న బిల్డింగ్ కూలిపోతే, అక్కడే ప్రాణాలు వదిలిన ఉదంతాన్ని ఇసుక మేడలు కథ చెబుతుంది.

మొత్తం పదహారు కథలున్నాయి ఈ సంపుటిలో. ఈ కథలు చదివాకా, కాసేపు మనసు మొద్దుబారుతుంది. అంతర్ముఖులం అవుతాం. చిన్న నిట్టూర్పు వెలువడుతుంది. చాలా కథల్లో మనలాంటి వారే పాత్రలుగా కనబడడం వల్ల, ఇవి మన సొంత కథల్లా అనిపిస్తాయి, సంతృప్తితో పుస్తకం మూస్తాం!!

గుండెతడి దారమై ఔన్నత్యం దిశగా ఎగిరే అంతరంగం ఈ గాలిపటం!

*సంచిక అంతర్జాల పత్రిక సౌజన్యంతో*


— COLLEGE ADMISSIONS COUNSELING

**Insider Knowledge.**
**Exceptional Results.**

An experienced educational consultant and former US diplomat and visa officer, Todd Pierce has a record of helping clients find and get into the schools where they belong. He has visited over 60 universities in North America, Asia, and Europe and worked with students applying for undergraduate study, graduate/professional school, and various fellowships.

Head to my website to schedule a complimentary 20-minute consultation.

Admissions Counseling | Financial Aid | Essay Coaching | Career Advice



Todd Pierce

• Former U.S. Visa Officer • Immigration Rules Expert • US · Canada · International • Stanfor… MA

PIERCE ADMISSIONS

pierceadmi…s.com

❖ డా॥ ఇంద్ల రామ సుబ్బారెడ్డి

# శతజయంతి వందనం

## కళావాచస్పతి డా॥ కొంగర జగ్గయ్య



***తెలుగు చలనచిత్ర జగత్తులో ఒక వ్యక్తి నటుడిగా నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా, జర్నలిస్టుగా, చిత్రకారుడిగా, అనువాదకుడిగా, ఉపాధ్యాయుడిగా... ఇలా ఇన్ని పాత్రలు పోషించడం సాధ్యమేనా అంటే దానికి నిలువెత్తు సమాధానం డాక్టర్ కొంగర జగ్గయ్య. ఇది ఆయన శతజయంతి సంవత్సరం. ఆయనకి నివాళులు అర్పిస్తూ తానాపత్రిక పాఠకులకోసం డా॥ ఇంద్ల రామ సుబ్బారెడ్డిగారి ఈ వ్యాసం...***

కళావాచస్పతి డా॥ కొంగర జగ్గయ్య 1926 డిశంబర్, 31న గుంటూరు జిల్లా మోరంపూడిలో జన్మించిన శత జయంతి ఏడాదిలో ఉన్న మనం, ఆయన బహుముఖ ప్రజ్ఞను మరోసారి మననం చేసుకోవడం మన సంస్కృతికి ఇచ్చే గౌరవం. నా వ్యక్తిగత జీవితంలో జగ్గయ్యగారితో ఉన్న అనుబంధం కేవలం ఒక అభిమానిగా మొదలై, ఒక ఆత్మీయ మిత్రుడిగా పరిణామం చెందింది. 1975లో కర్నూలు మెడికల్ కాలేజీలో నేను ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న రోజుల్లో కాలేజీ వార్షికోత్సవానికి ఆయన్ని ముఖ్య అతిథిగా తీసుకురావడానికి మద్రాసు వెళ్లాను. ఆనాడు ఆయన చూపిన ఆదరణ, మాట్లాడిన తీరు నన్ను మంత్ర ముగ్ధుడిని చేశాయి.

1983లో నేను విజయవాడలో సైకియాట్రిస్టుగా ప్రాక్టీస్ మొదలుపెట్టిన తర్వాత మా పరిచయం స్నేహంగా మారింది. ఆయన బెజవాడకు వచ్చినప్పుడల్లా మేము కలవడం, సాహిత్యం, మనస్తత్వ శాస్త్రం గురించి చర్చించడం ఒక మధుర జ్ఞాపకం. 1996లో నా పుస్తకం 'మనోదర్పణం' ఆవిష్కరణకు ఆయన మద్రాసు నుండి ప్రత్యేకంగా రావడం, నాపై ఆయనకున్న వాత్సల్యానికి నిదర్శనం. ఆయన నా పుస్తక ఆవిష్కరణకు వచ్చి తిరిగి వెళ్లే సందర్భంలో ప్రయాణ ఖర్చులకని నేను ఒక కవర్ ఆయనకు ఇవ్వబోతే ససేమిరా వద్దన్నారు. సాహిత్యంపైన మక్కువతోను, మీలోని రచయిత పైన అభిమానంతోను వచ్చానే తప్ప మీరిలా చేయడం భావ్యం కాదన్నారు. ఆయన గొప్ప మనసుకు అది ఒక మచ్చుతునక. ఆయన కేవలం ఒక నటుడు కాదు, ఎదుటి వ్యక్తిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఒక గొప్ప సంస్కార వంతుడు.

శ్రీమతి లక్ష్మమ్మ, సీతారామయ్యగార్ల జ్యేష్ఠ పుత్రుడైన జగ్గయ్యకు వారి తాతగారి పేరే పెట్టారు. బాల్యంలోనే తండ్రి దగ్గర సంస్కృతాంధ్ర గ్రంథాలను అభ్యసించడమే కాకుండా తన పదునాల్గవ ఏటనే పద్య కవిత్వాన్ని రాయడం ప్రారంభించారు. ఒక కళాకారుడ్ని కావడానికి నాన్నగారు ఒక విశిష్ట వ్యక్తిగా సంతరించుకోవడానికి మా అమ్మ కారణమనేవారు ఆయన. దుగ్గిరాల స్కూల్లో టీచర్ ప్రారంభమైన ఆయన కెరీర్ తర్వాత ఢిల్లీ ఆకాశవాణిలో న్యూస్ రీడర్‌గా వెళ్లడం జరిగింది. ఆ రోజుల్లో వార్తలు చదువుతున్నది కొంగర జగ్గయ్య అనగానే ఆయన కంచుకంఠానికి అందరూ

చెవులు అప్పగించేవారు. వార్తలకంటే ఆయన కంఠం కోసమే శ్రోతలు ఎదురుచూసేవారు.

## నాటకాలతో అనుబంధం

సినిమా రంగంలోకి రాకముందే జగ్గయ్యగారు నాటక రంగంలో ఒక వెలుగు వెలిగారు. గుంటూరు ఎసి కాలేజీలో చదువుకునే రోజుల్లోనే ఆయన అభినయ కౌశలం బయటపడింది. ఆయన తన మిత్రులైన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్), ముక్కామల కృష్ణమూర్తి, కె.శివరావులతో కలిసి 'నవజ్యోతి సమితి' అనే నాటక సంస్థను స్థాపించారు. షేక్స్పియర్ రాసిన ఆంగ్ల నాటకాలను తెలుగులోకి అనువదించడమే కాకుండా, వాటిలో ప్రధాన పాత్రలు పోషించేవారు.

ముఖ్యంగా 'సందేశం' వంటి నాటకాల్లో ఎన్టీఆర్ గారితో కలిసి ఆయన చేసిన ప్రదర్శనలు ఆరోజుల్లో తెనాలి, గుంటూరు ప్రాంతాల్లో పెద్ద సంచలనం. ఈ స్నేహమే తదనంతరం సినిమాల్లోనూ కొనసాగింది.

## ఎన్.టి.ఆర్.తో అనుబంధం

ఎన్.టి.ఆర్. స్థాపించిన నేషనల్ ఆర్ట్స్ థియేటర్ – తరపున ఇరువురు కలిసి అనేక నాటకాల్ని ప్రదర్శించారు. వారిరువురూ 1948 సంవత్సరంలో జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్ పోటీల్లో ప్రదర్శించిన చేసిన పాపం నాటికకు ప్రథమ బహుమతి, జగ్గయ్య తాను విడిగా ప్రదర్శించిన *తెలంగాణ స్వాతంత్ర్య ఘోష* నాటిక ద్వారా ఉత్తమ నటుడిగా బహుమతిని అందుకున్నారు.





'మనోదర్పణం' పుస్తకావిష్కరణ

బుచ్చిబాబు రచించిన *దారినపోయే దానయ్య* నాటిక జగ్గయ్యకు అత్యంత గుర్తింపు తీసుకొచ్చింది. ఆ ప్రదర్శనలో ప్రేక్షకులు జగ్గయ్యమీద నోట్ల వర్షం కురిపించడం, ఆయన నాటక జీవితంలో ఒక మరువ లేని సంఘటన. చైనా యుద్ధ సమయంలో 'జాతీయ రక్షణనిధి' సహాయార్థం జగ్గయ్య రచించి, నటించిన రక్తతర్పణం ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. హీరో నుండి 'క్యారెక్టర్' కింగ్ వరకు జగ్గయ్యగారి సినీప్రస్థానం 1952లో త్రిపురనేని గోపీచంద్ *ప్రియురాలు* తో మొదలైంది. సుమారుగా 125 చిత్రాలలో హీరోగాను, మరో 125 చిత్రాల్లో ఉప హీరోగాను, 250 చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగాను నటించారు.

2004 సంవత్సరంలో ఆయన మరణించేందుకు నాలుగు సంవత్సరాల ముందు వరకు కూడా నటిస్తూనే తెలుగు ప్రేక్షకులను అలరిస్తూ వచ్చారు. *కన్నకొడుకు, పదండి ముందుకు* చిత్రాలకు రాసిన పద్యాలను, పాటలను గమనిస్తే పెరట్లోనే ఉన్న ఓ కల్పవృక్షంలాంటి కవిని చిత్రసీమ వినియోగించుకోలేదనిపిస్తుంది. ఆయన హీరోగా చేస్తున్న కాలంలోనే కథలో బలం ఉంటే నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు చేయడానికి కూడా వెనుకాడలేదు.

కేవలం కమర్షియల్ సినిమాలే కాకుండా, సామాజిక బాధ్యతగల *పదండి ముందుకు* వంటి చిత్రాలను ఆయన నిర్మించారు. స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలో సాగే ఈ చిత్రం రష్యా చలనచిత్రోత్సవంలో ప్రశంసలు అందుకోవడం విశేషం. మొదటి రోజుల్లో ఆయన నటించిన *బంగారు పాప, అర్ధాంగి, ఎమ్.ఎల్.ఎ., ఉయ్యాల–జంపాల* చిత్రాలు ఆయన్ను నటుడిగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి.

## సహజ నటుడు

శభాష్ పాపన్న చిత్రంలో ద్విపాత్రాభినయం కూడా చేశారు. పౌరాణిక జానపదాల కంటే సాంఘిక చిత్రాలకే ఎక్కువగా ఆయన పరిమితమయ్యారు. 'సినిమాలో హీరో అంటే డ్యాన్సులు, ఫైట్స్ చేసే వ్యక్తి కాదు, నిజజీవితంలో ఉండే మనిషిలా సహజంగా ఉండాలి,' అన్నది ఆయన సిద్ధాంతం.

అందుకే ఆయన పాత్రల్లో అతిశయోక్తులు ఉండవు. ఆయన మాస్ హీరోగాకంటే క్లాస్ హీరోగానే నిలిచిపోయారు. జగ్గయ్యగారు పోషించిన కొన్ని పాత్రలు తెలుగు చలనచిత్ర చరిత్రలో పాఠ్యపుస్తకాలుగా నిలిచి పోయాయి.

కృష్ణగారు నిర్మించిన *అల్లూరి సీతారామరాజు* చిత్రంలో జగ్గయ్య బ్రిటీష్ అధికారి రూథర్‌ఫర్డ్ పాత్రలో పరకాయ ప్రవేశం చేశారు. ఆ గంభీరమైన ఆహార్యం, కంచు కంఠంతో ఆయన పలికిన సంభాషణలు ప్రేక్షకులను ఉగ్రూతలూగించడమే కాకుండా, ఆ పాత్రకు ఒక హుందాతనాన్ని తెచ్చిపెట్టాయి. *డాక్టర్ చక్రవర్తి, మనసే మందిరం, ఆత్మబలం* చిత్రాలలో అక్కినేనితోను, *జీవిత చక్రం, మంచి మనిషి, గుడిగంటలు* లలో ఎన్.టి.ఆర్ తోను కలిసి నటించిన చిత్రాల్లో జగ్గయ్య నటన అద్వితీయమని చెప్పక తప్పదు. ఆయన ఆంగికం, అభినయం, వాచికం అన్నీ అద్భుతమే!

హీరో పాత్రలకంటే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గాను, సాఫ్ట్ విలన్‌గాను ఎంత పేరు తెచ్చుకున్నారంటే జగ్గయ్య అలాంటి రోల్స్ వేస్తే అసలు హీరో కనపడకుండా పోయేవాడని ఆ కాలంలో ప్రతీతి. నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య కలిసి నటించిన పలు చిత్రాలు ఆ కోవకు చెందినవే. తెలుగు సినిమాల్లో 'పాలిష్డ్ విలన్' పాత్రలకు మొదటిగా రూపకల్పన చేసింది జగ్గయ్య! *ఆత్మబలం* చిత్రంలో ఒక సైకోలాంటి విచిత్రమైన పాత్రలో ఆయన అభినయం, డైలాగ్ డెలివరీ చూసిన వారెవ్వరూ మరువలేరు. అసాధారణ సాత్విక భావ ప్రకటన, ఉచ్చారణ వైవిధ్యం, ఆయన్ను తెలుగు సినీరంగంలో ప్రత్యామ్నాయంలేని నటుడిగా నిలబెట్టింది.



## జగ్గయ్య పరిచయంచేసిన ప్రముఖ నటులు

జగ్గయ్య గారు గొప్ప నటుడే కాదు, గొప్ప అన్వేషి కూడా. తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఆయన అందించిన ఆస్తులు సామాన్యమైనవి కావు. సావిత్రి, జమునలాంటి నటీమణులు సినిమాల్లోకి రాకముందే వారిలోని నటిని గుర్తించి తన నాటక సమాజం ద్వారా రంగుల ప్రపంచానికి పరిచయం చేసింది జగ్గయ్యగారే. కృష్ణగారు *తేనె మనసులు* చిత్రంతో పరిచయం కావడానికి ముందే 1962లో జగ్గయ్యగారు నిర్మించిన *పదండి ముందుకు* చిత్రంలో ఒక చిన్న పాత్ర ద్వారా వెండితెరకు, అలాగే కన్నడ నటి భారతి, నటుడు శ్రీధర్‌ను తెలుగుతెరకు పరిచయం చేయడంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. ఎన్నో చిత్రాలకు మధురమైన పాటలు అందించిన కోదండపాణిగారిని మొదటిసారి *పదండి ముందుకు* ద్వారా పరిచయం చేసింది ఆయనే.

## డబ్బింగ్ రారాజు

మహమ్మద్ రఫీని తెలుగులో మొదట పాడించింది ఆయనే. మంచికాలం తీరిందా... అనే పాటను ఆయనే రాసి రఫీతో పాడించారు. డబ్బింగ్ ప్రపంచంలో రారాజు జగ్గయ్యగారి గళం ఒక అద్భుతం. ఆయన కంఠం వింటే చాలు ఎదుటి వ్యక్తిలో ఒక రకమైన గాంభీర్యం నెలకొంటుంది.

తమిళ నటుడు శివాజీ గణేషన్‌గారి నటన ఎంత అద్భుతంగా ఉంటుందో దానికి ధీటుగా తెలుగులో

ప్రాణం పోసింది జగ్గయ్యగారి గొంతే. మనోహర చిత్రం లోని డైలాగ్స్ ఇందుకు ఒక క్లాసిక్ ఉదాహరణ. స్టీవెన్ స్పీల్‌బెర్గ్ రూపొందించిన జురాసిక్ పార్క్ వంటి ప్రతిష్ఠాత్మక హాలీవుడ్ చిత్రానికి తెలుగులో ప్రధాన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ద్వారా తన గళం విశ్వ వ్యాప్తమని నిరూపించుకున్నారు. సినిమా గ్లామరును ఉపయో గించుకుని రాజకీయాల్లోకి రావడం సులభం. కానీ జగ్గయ్య గారు విలువలతో కూడిన రాజ కీయాలు చేశారు. రాజకీయాల్లో ఉన్నా ఆయన ఏనాడూ విమర్శ లకు తావివ్వలేదు. భారతదేశం మొత్తంమీద సినీ నటుడిగా లోక్‌సభకు ఎన్నికైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు. అది కూడా కమ్యూనిస్ట్ పార్టీ బలంగా ఉన్న ఒంగోలు వంటిచోట 1967లో కాంగ్రెస్ తరపున 80 వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ఆయన వ్యక్తిత్వానికి దక్కిన విజయం. అంతకుముందు 1962లో తెనాలి లోక్‌సభ నుండి ఆచార్య రంగాగారి మీద పోటీకి సంసిద్ధమై చివర్లో నెహ్రూ మాటకోసం రంగాగారి మీద పోటీ నుండి విరమించుకున్నారు.

### ప్రేమించింది సాహిత్యాన్ని - పెళ్లాడింది సినీరంగాన్ని

జగ్గయ్యగారికి ప్రాణం సాహిత్యం అయితే, కన్ను చిత్రలేఖనం. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన బెంగాలీ గీతాంజలిని ఆంగ్ల అనువాదం ద్వారా కాకుండా, నేరుగా మూలాన్ని అధ్యయనం చేసి తెలుగులోకి ‘రవీంద్ర గీత’గా మార్చడం ఆయన మేధస్సుకు నిదర్శనం. సిద్ధాంతపరంగా రవీంద్రుడు, పద్య రచనలో శ్రీనాథుడు ఆయన్ను ప్రభావితం చేశారు. ‘ఆంధ్ర రిపబ్లిక్’ అనే పత్రికకు ఎడిటర్‌గా పనిచేస్తూ, సమాజంలోని సమస్యల పై ఎప్పటికప్పుడు తన గళాన్ని వినిపించేవారు. చిత్రకారుడిగా అడవి బాపిరాజుగారి శిష్యుడిగా ఆయన గీసిన తైలవర్ణ చిత్రాలకు ప్రదర్శనలో ఎన్నో బహు మతులు అందుకున్నారు.

ఒక నటుడిలో ఇంతటి సూక్ష్మమైన కళాకారుడు ఉండటం అనేది అరుదైన విషయం. ఆయన గొప్ప పుస్తక ప్రియుడు, ఇంట్లో ఒక పెద్ద లైబ్రరీయే ఉండేది. ఆచార్య ఆత్రేయగారంటే జగ్గయ్యకు వల్లమాలిన అభిమానం. మాది మనసులు కలిసిన అనుబంధం అనే వారు ఆత్రేయ గురించి జగ్గయ్య. ఆత్రేయ కడపటి కోర్కెను తీర్చడంకోసం ‘మనస్విని ట్రస్టు’ తరఫున జగ్గయ్య సంపాదకత్వం వహించి ప్రచురించిన ‘ఆత్రేయ సాహితి’ ఏడు సంపుటాల సెట్ జగ్గయ్యకు ఆత్రేయతో ఉన్న అనుబంధానికి ఒక నిదర్శనం. ఆయన ప్రేమించింది సాహిత్యాన్ని, పెళ్లాడింది సినీరంగాన్ని.

జగ్గయ్యగారు ఎంతో క్రమశిక్షణగల వ్యక్తి. అభి మాన సంఘాలకు వ్యతిరేకి: ‘నటులను అభిమానించండి కానీ మీ జీవితాలను పాడుచేసుకోకండి,’ అని యువతకు హితవు పలికేవారు. అందుకే ఆయనకు అభిమాన సంఘాలు ఉండేవి కావు. తెనాలి ఆర్ట్స్ కాలేజీకి, వరంగల్ మెడికల్ కాలేజీకి, మద్రాసులోని ఆంధ్ర మహిళాసభకు ఆయన చేసిన సహాయం వెలకట్టలేనిది. తన సంపాదనలో అధిక భాగం విద్య, వైద్యరంగాలకే కేటాయించారు. ఆయనకు సామాజికస్పృహ ఎక్కువ. అందుకే సినిమా కార్మికుల కష్టాల్ని గుర్తించి, వారికోసం ‘దక్షిణ భారత సినీకార్మికుల సంఘాన్ని’ స్థాపించి, కార్మికుల పక్షాన నిలబడ్డారు.

### ఆయన నటించిన పౌరాణిక జానపద చిత్రాలు

కంకణం (1957)
రేణుకాదేవి మహత్యం (1960)
వీరాంజనేయ (1968)
కరుణామయుడు (1978).

### ఎన్నటికీ గుర్తుండిపోయే జగ్గయ్య పాటలు

‘భలే మంచిరోజు’ (జరిగిన కథ)
‘ఓహో గులాబీ బాల’ (మంచి మనిషి)
‘కొండగాలి తిరిగింది’ (ఉయ్యాల- జంపాల)
‘నీ ఆశ అడియాశ (ఎమ్.ఎల్.ఎ.)
‘కొడె కారు చిన్నవాడా’ (ముందడుగు)
‘చిగురాకుల్లో చిల కమ్మా’ (కానిస్టేబుల్ కూతురు)
‘గున్న మామిడి కొమ్మమీద’ (బాలమిత్రుల కథ)
ఎక్కడికి పోతావు చిన్నదానా (ఆత్మబలం)



జగ్గయ్య కుటుంబం

## మాస్టర్ ఆఫ్ ఆల్ ట్రేడ్స్

జగ్గయ్యగారికి వాస్తు శాస్త్రంపై అపారమైన జ్ఞానం ఉండేది. అయితే ఆయన దాన్ని మూఢనమ్మకంగా కాకుండా ఒక ఇంజనీరింగ్ కోణంలో చూసేవారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా ఇల్లు ఎలా ఉండాలో ఆయన సూచించేవారు. 'వాస్తు పేరుతో గోడలు కూల్చడం మూర్ఖత్వం, ఉన్న వనరులను శాస్త్రీయంగా వాడుకోవడమే నిజమైన వాస్తు,' అని చెప్పేవారు. జగ్గయ్యగారికి లభించిన పురస్కారాలు ఆయన వ్యక్తిత్వానికి దక్కిన గౌరవాలు. అంతర్జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంవారు ఆయన వాగ్దాటికి ముగ్ధులై 'కళావాచస్పతి' బిరుదును ప్రదానం చేశారు. 1992లో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' అవార్డు ప్రకటించినప్పుడు ఇండస్ట్రీ మొత్తం హర్షం వ్యక్తం చేసింది. తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో, తమిళనాడు ప్రభుత్వం 'కలైమామణి' బిరుదులతో సత్కరించింది. రవీంద్రుని ఆశయాల వారసుడు జగ్గయ్య గారు ఎప్పుడూ రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన 'Where the mind is without fear' అనే కవితను ఉటంకించే వారు.

ఆయన మనస్తత్వం కూడా అలాగే ఉండేది. ఏ విషయాన్నయినా ముక్కు సూటిగా, నిర్భయంగా చెప్పే వారు. సినిమా రంగంలో ఉన్న రాజకీయాలను, కుల పోకడలను ఆయన నిరసించేవారు. ఏం సాధించాననే కంటే భవిష్యత్తులో ఏం సాధించాలనుకుంటున్నాడో అన్నదానిపైన మనిషి గొప్పతనం ఆధారపడి ఉంటుందన్న 'ఖలీల్ జిబ్రాన్' మాటలు నేనెప్పుడూ గుర్తించుకుంటానంటారు ఆయన. ఇన్ని రంగాలలో పరిచయమే కాక, అత్యంత ప్రతిభగల ఆయన్ను 'మాస్టర్ ఆఫ్ ఆల్‌ట్రేడ్స్' అనవచ్చు.

## జగ్గయ్య ఒక సంపూర్ణ మానవుడు

19 సంవత్సరాల వయసులోనే వివాహం చేసుకున్న ఆయనకు భార్య శ్రీమతి శేషమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు మన వళ్లు, ఇద్దరు మనవరాళ్లు ఉన్నారు. ఇతర నటుల్లాగా జగ్గయ్య కుటుంబసభ్యులు ఎవరూ సినీరంగంలో ప్రవేశించినట్లు కనపడరు. బాత్రూమ్‌లో జారిపడి ఫ్రాక్చర్ కావటంతో, తుంటి ఎముక సర్జరీ జరిగి, కోలుకునే సమయంలో గుండెపోటుతో తన 76వ ఏట మరణించారు.

జగ్గయ్య. మరణించే సమయానికి (మార్చి 5, 2004) కూడా ఆయన చేతిలో పుస్తకం ఉండేది. సాహిత్యంమీద ఆయన కున్న మక్కువ అలాంటిది. ఒక డాక్టరుగా నేను ఆయనలో గమనించిన గొప్ప విషయం– ఆయన మానసిక స్థితి ఎప్పుడూ సమతులంగా ఉండేది. గెలుపుకు పొంగిపోవడం, ఓటమికి కుంగిపోవడం ఆయన నిఘంటువులోనే లేదు.

ఆయన మంచి స్నేహశీలి, ఇంటికి పరిచయస్తులు ఎవరైనా వస్తే ఆతిథ్యం స్వీకరించకుండా ఆయన పంపేవారు కాదు. ఈ శతజయంతి వేళ (2026), జగ్గయ్యగారిలాంటి ఒక సంపూర్ణ మానవుడి గురించి రాయడం, ఆయనతో నాకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తెలుగు జాతి ఉన్నంతవరకు ఆ కంచుకంఠం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది.

ఆ అక్షర కృషీవలుడికి, అభినయ సామ్రాట్‌కు ఇదే నా ఘన నివాళి.

స్వాతి వారపత్రిక సౌజన్యంతో

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

OUR MISSION: TO IDENTIFY AND ADDRESS SOCIAL, CULTURAL AND EDUCATIONAL NEEDS OF NORTH AMERICAN TELUGU COMMUNITY IN PARTICULAR AND TELUGU PEOPLE IN GENERAL

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# TANA ADVERTISING OPPORTUNITIES

## E - PATRIKA

| DESCRIPTION | 6-ISSUE | 12-ISSUE |
|---|---|---|
| FRONT INSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK OUTSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK INSIDE COVER PAGE | ~~$ 1,500~~ $750 | ~~$ 2,750~~ $1375 |
| FULL PAGE | ~~$ 1,250~~ $625 | ~~$ 2,300~~ $1150 |
| HALF-PAGE | ~~$ 650~~ $325 | ~~$ 1,200~~ $600 |

**Ugadi 2026 Special Discount**

**50% OFF**

**ON ALL 6-ISSUE & 12-ISSUE**

## WEEKLY NEWSLETTER

| 6 MONTHS | 12 MONTHS |
|---|---|
| ~~$1,650~~ $825 | ~~$3,000~~ $1500 |

### FOR MORE DETAILS PLEASE CONTACT:

**SUNIL PANTRA**
Secretary
(248) 469 - 2349

**RAJA KASUKURTHI**
Treasurer
(201) 270 - 8648

advertisements@tana.org





శ్రీ అట్లూరి & జలపతి

# హీరోలే దర్శకులు... దర్శకులే హీరోలు!

***తమిళ చలనచిత్ర పరిశ్రమలో దర్శకులు నటులుగా మారడం ఒక సాధారణ విషయమైతే, తెలుగు చిత్రసీమలో మాత్రం అందుకు భిన్నంగా నటులే మెగాఫోన్ పట్టి దర్శకులుగా మారే సంప్రదాయం ఉంది. ప్రస్తుతం చాలామంది యంగ్ హీరోలు, తమ అదృష్టాన్ని తామే పరీక్షించుకుంటున్నారు. మరో వ్యక్తి చేతిలో మెగా ఫోన్ పెట్టకుండా, స్వీయ దర్శకత్వంలో సినిమా చేస్తూ, కొత్త అవతారాలు ఎత్తుతున్నారు.***

తమిళ సినీ పరిశ్రమలో దర్శకులు నటులుగా మారే ట్రెండ్ ఎక్కువగా కనిపిస్తుంది. ఒకటి లేదా రెండు విజయవంతమైన చిత్రాలను అందించిన తర్వాత, చాలా మంది దర్శకులు కెమెరా ముందుకు వచ్చి కథానాయకులుగా తమ కెరీర్‌ను కొనసాగిస్తుంటారు. తమిళ చిత్రసీమలో భాగ్యరాజ్ నుండి ఎస్.జె. సూర్య వరకు, అలాగే ఇటీవల ప్రదీప్ రంగనాథన్ నుండి లోకేష్ కనగరాజ్ వరకు ఇలాంటి డైరెక్టర్–యాక్టర్స్ చాలామంది ఉన్నారు. ఈ జాబితా చాలా పెద్దది.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మాత్రం ఈ ధోరణి దీనికి భిన్నంగా సాగుతోంది. ఇక్కడ నటులు తరచుగా మెగాఫోన్ పట్టడానికి మొగ్గు చూపుతుంటారు. దివంగత నందమూరి తారకరామారావు నుండి పవన్ కళ్యాణ్ వరకు ఎంతోమంది స్టార్ హీరోలు దర్శకులుగా మారారు. కొంతకాలం విరామం తర్వాత, ఇప్పుడీ ట్రెండ్ మళ్లీ పుంజుకుంటోంది.

హీరో రామ్ పోతినేని తాజాగా తాను తదుపరి చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నట్లు ప్రకటించాడు. కథానాయకుడిగా 22 చిత్రాలను పూర్తి చేసిన ఆయన, మొదటిసారిగా మెగాఫోన్ పట్టాలని నిర్ణయించుకున్నాడు. ఆయన 23వ చిత్రంలో, హీరోగా నటిస్తూనే దర్శకత్వం కూడా వహించబోతున్నాడు. తాత్కాలికంగా ఈ ప్రాజెక్టును *RAPO23* అని పిలుస్తున్నారు. ఆయన సోదరుడు కృష్ణ పోతినేని నిర్మిస్తున్న ఈ చిత్రంలో రామ్ 'వీర' అనే పాత్రలో కనిపించనున్నాడు. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ అని తెలుస్తోంది.

యువతరం నటుల్లో కిరణ్ అబ్బవరం క్రమంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హీరోగా 11 చిత్రాలను పూర్తి చేసిన ఆయన, ఇప్పుడు దర్శకుడిగా మారాడు. ఆయన స్వయంగా రియాలిటీ అనే కథను రాసుకుని, దానికి దర్శకత్వం వహించనున్నాడు. సుధాకర్ చాగంటి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ అధికారికంగా మొదలైంది.

విశ్వక్‌సేన్ కూడా నటుడిగా రాణిస్తూనే, దర్శకత్వం కూడా చేస్తుంటాడు. ఈ విషయంలో ఇప్పటికే





తన ప్రతిభను నిరూపించుకున్నాడు. గతంలో ఆయన ఫలక్‌నుమా దాస్ వంటి చిత్రాలకు దర్శకత్వం వహించి, తన పనితీరుతో ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం ఆయన కల్ట్ అనే చిత్రానికి దర్శకత్వం వహిస్తూ, అందులో నటిస్తున్నాడు. ఈ సినిమా ఇదే ఏడాది చివర్లో విడుదలకు సిద్ధమవుతోంది. దీంతోపాటు స్వీయ దర్శకత్వంలో ఆయన *ఫలక్‌నుమా దాస్ 2, దాస్ కా ధమ్కీ 2* సినిమాలు కూడా చేయబోతున్నాడు.

తెలుగు ప్రేక్షకులలో విశాల్‌కు బలమైన ఫాలోయింగ్ ఉంది. ఈ తమిళ నటుడు ఇప్పుడు దర్శకుడిగా మారాడు. ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రానికి తమిళంలో మగుడమ్ అని పేరు పెట్టగా, తెలుగు డబ్బింగ్ వెర్షన్‌కు మకుటం అని పేరు ఖరారు చేశారు. తాజాగా విడుదలైన ఈ చిత్ర టీజర్, కెమెరా వెనుక ఆయన చేస్తున్న మొదటి ప్రయత్నంపై ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించింది. నిజానికి *డిటెక్టివ్-2* సినిమాతో దర్శకుడిగా మారాలని ప్రయత్నించాడు విశాల్. అదే విషయాన్ని ఆయన గతంలో ప్రకటించాడు కూడా. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమాను హోల్డ్ చేసి, మకుటం సినిమాతో దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు.

ఇంకాస్త వెనక్కు వెళ్తే, ఇలా హీరోలుగా చేస్తూనే, దర్శకులుగా మారిన మరికొంతమంది నటులు మనకు కనిపిస్తారు. ఉదాహరణకు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు ప్రముఖంగా చెప్పుకోవాలి. హీరోగా బిజీగా ఉన్న టైమ్‌లోనే మెగాఫోన్ పట్టారు. దర్శకుడిగా సంచలనాలు సృష్టించారు. తెలుగు చిత్రసీమలోనే క్లాసిక్‌గా చెప్పుకునే దానవీరశూర కర్ణ సినిమాకు ఎన్టీఆర్ స్వయంగా దర్శకత్వం వహించారు. ఇందులో కర్ణుడు, ధుర్యోధనుడు, కృష్ణుడు పాత్రల్ని పోషించడంతో పాటు.. కథ-స్క్రీన్ ప్లే, ప్రొడక్షన్ డిజైన్ కూడా చూసుకున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాసింది. ఈ సినిమాతోపాటు ఎన్టీఆర్ దర్శకత్వంలో చాలా సినిమాలొచ్చాయి. కొన్ని సినిమాలకు ఆయన పేరు వేసుకోలేదు. దాదాపు 17 చిత్రాలను డైరెక్ట్ చేశారు.

ఇక సూపర్‌స్టార్ కృష్ణనే తీసుకుంటే, నటుడిగా వందల సినిమాలు చేసిన కృష్ణ, దర్శకుడిగానూ అద్భుతాలు చేశారు. దర్శకుడిగా మారి సింహాసనం వంటి భారీ విజువల్ వండర్‌ను తెరకెక్కించారు. దాదాపు 15 సినిమాలకు ఆయన దర్శకత్వం వహించారు. హీరోగా నటిస్తూ డైరెక్ట్ చేసిన వారిలో ఎన్టీఆర్, కృష్ణల రికార్డు వేరు.

పవన్‌కల్యాణ్ కూడా దర్శకుడిగా అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తిరుగులేని స్టార్‌డమ్ సంపా



దించుకున్న తర్వాత, ఆయన ఇతర సినిమాల వైపు వెళ్లకుండా, దర్శకుడిగా తన మనసుకు నచ్చిన కథను తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అదే జానీ చిత్రం. అప్పట్లో ఈ సినిమాపై విపరీతమైన అంచనాలున్నాయి. కానీ ఆ అంచనాల్ని అవి అందుకోలేకపోయాయి. ఆ సినిమా పరాజయం తర్వాత మళ్లీ మెగాఫోన్ పట్టని పవన్‌కల్యాణ్, ఆ తర్వాత చాన్నాళ్లకు సత్యాగ్రాహి అనే మరో సినిమాను డైరక్ట్ చేయాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల తిరిగి దర్శకత్వం వైపు వెళ్లలేకపోయారు. అలా పవన్‌కల్యాణ్ కెరీర్‌లో ఆయన స్వీయ దర్శకత్వంలో వచ్చిన ఒకే ఒక్క చిత్రంగా జానీ నిలిచింది.

కమల్‌హాసన్ కూడా స్వీయ దర్శకత్వంలో నటుడిగా నటిస్తూ పలు చిత్రాలు చేశారు. నిజానికి భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే కమల్‌హాసన్ లాంటి ఆల్‌రౌండర్ మనకు కనిపించరు. ఆయన కేవలం నటుడే కాదు.. దర్శకుడు, స్క్రీన్‌ప్లే రైటర్, సింగర్, కొరియోగ్రాఫర్ కూడా. కమల్‌హాసన్ దర్శకుడిగా మారి చెదరని ముద్ర వేసిన చిత్రాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా హే రామ్, విరుమాండి (తెలుగులో పోతురాజు), ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విశ్వరూపం సిరీస్ సినిమాలకు ఆయనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే రాసి దర్శకత్వం వహించారు.



వీటితోపాటు స్వీయ దర్శకత్వంలో మరుద నాయగం అనే సినిమాను కూడా ఆయన గతంలో ప్రారంభించారు. కానీ అది ఆగిపోయింది.

నటుడిగా కొనసాగుతూనే, దర్శకత్వం వహిస్తున్న నటుల జాబితాలోకి లారెన్స్ కూడా వస్తాడు. ఈయన టాలెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కొరియోగ్రాఫర్‌గా, హీరోగా చేస్తూనే... నాగార్జునతో మాస్, డాన్ వంటి సూపర్‌హిట్ సినిమాలు తీశారు. ఆ తర్వాత తన సొంత దర్శకత్వంలో కాంచన సిరీస్‌తో హీరోగా, దర్శకుడిగా పెద్ద సక్సెస్ అందుకున్నాడు. ప్రస్తుతం కాంచన-4 పనుల్లో బిజీగా ఉంటూనే, రాజకీయాల వైపు అడుగులు వేస్తున్నాడు.

శివ, సత్య, గులాబీ సినిమాలతో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న జేడీ చక్రవర్తి ఆ తర్వాత దర్శకుడిగా మారి 'హోమం', 'సిద్ధం' వంటి వైవిధ్యమైన చిత్రాలను తెరకెక్కించాడు. ఇప్పటికీ తనకు నటన కంటే దర్శకత్వమంటేనే ఎక్కువ ఇష్టమని చెబుతుంటాడు జేడీ. ప్రస్తుతం ఈయన కొన్ని సినిమాల్లో విలన్‌గా చేస్తున్నాడు.

నటుడిగా ఎదిగి దర్శకుడిగా మారిన మరో వ్యక్తి రవిబాబు. క్యారెక్టర్ రోల్స్, విలన్ పాత్రలు చేస్తూనే దర్శకుడిగా మారి అల్లరి, అనసూయ, అవును వంటి ఎన్నో ట్రెండ్ సెట్టింగ్ సినిమాలను అందించారు. ఆయన సినిమాల్లో ఆయనే కీలక పాత్రలు కూడా పోషిస్తుంటారు.

ఇక రాహుల్ రవీంద్రన్‌ను కూడా ఈ లిస్టులో చెప్పుకోవచ్చు. అందాల రాక్షసి సినిమాతో హీరోగా పరిచయమైన రాహుల్.. సుశాంత్ హీరోగా చిలసౌ అనే సినిమాను డైరెక్ట్ చేసి తన సత్తా చాటాడు. మొదటి సినిమాతోనే ఉత్తమ స్క్రీన్ ప్లే విభాగంలో జాతీయ అవార్డు అందుకున్నాడు. ఆ తర్వాత నాగార్జునతో మన్మథుడు 2 తీశాడు. తాజాగా రష్మిక లీడ్ రోల్‌లో అతడు దర్శకత్వం వహించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

మంచు మనోజ్ కూడా దర్శకుడయ్యాడు. మంచు మనోజ్ అనగానే మనకు టాలీవుడ్‌లో వైవిధ్యమైన, ఎనర్జిటిక్ హీరోగా గుర్తుంది. అయితే ఆయనకు సినిమా

మేకింగ్, ముఖ్యంగా యాక్షన్ కంపోజిషన్, స్క్రీన్‌ప్లేలపై అద్భుతమైన పట్టు ఉంది. మనోజ్ అధికారికంగా పూర్తి స్థాయి చిత్రానికి డైరెక్టర్‌గా క్రెడిట్ తీసుకోకపోయి నప్పటికీ *మిస్టర్ నోకియా, పోటుగాడు, ఒక్కడు మిగిలాడు* వంటి చిత్రాలకు దర్శకుడితో సమానంగా భాగస్వామ్యం పంచుకున్నాడు.

అడివి శేష్ కెరీర్ నటుడిగానే మొదలైంది. *కర్మ, కిస్* అనే మొదటి రెండు చిత్రాలను తానే డైరెక్ట్ చేసి, అందులో నటించాడు. ఆ తర్వాత ఇతర దర్శకు లకు అవకాశాలు ఇస్తూ తాను నటుడిగా, రచయితగా కొనసాగుతున్నాడు.

ఇక పరభాషల్లోనూ ఇలాంటి హీరో కమ్ దర్శకులు మనకు చాలామంది కనిపిస్తారు. తాజాగా ఈ లిస్టులో చెప్పుకోదగ్గ పేరు రిషబ్ శెట్టి. *కాంతార* చిత్రంతో సంచలనం సృష్టించాడు రిషబ్. నిజానికి రిషబ్‌శెట్టి మొదట దర్శకుడిగానే తన కెరీర్‌ను బలంగా ప్రారం భించారు. ఆయన కన్నడలో *కిరిక్ పార్టీ* (నిఖిల్‌తో తెలుగులో *కిరాక్ పార్టీ*గా రీమేక్ అయింది) వంటి బ్లాక్ బస్టర్ సినిమాలకు దర్శకత్వం వహించాడు. ఈ సినిమా లకు గాను ఆయనకు జాతీయ అవార్డు కూడా వచ్చింది. ఆ తర్వాత ఆయన నటుడిగా మారి, స్వయంగా దర్శకత్వం వహించి నటించిన చిత్రం *కాంతార*. ఈ సినిమా భారతీయ సినీచరిత్రలోనే ఒక సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత *కాంతార: చాప్టర్ 1* చిత్రానికి కూడా దర్శకత్వం వహించి మరో ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు రిషబ్ శెట్టి.

ప్రస్తుత తరం టాప్ హీరోల్లో ధనుష్ నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ తనదైన ముద్ర వేశాడు. ఆయన మొదటిసారిగా *పవర్ పాండి* చిత్రంతో దర్శ కుడిగా మారారు. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా కమర్షియల్‌గానూ సక్సెస్ అయింది. ఇప్పటివరకు ధనుష్ నాలుగు సినిమాలకు దర్శకత్వం వహించారు. ఇటీవల *ఇడ్లీ కొట్టు* అనే సినిమా డైరెక్ట్ చేసి నటించారు.

మలయాళ స్టార్ హీరో అయిన పృథ్వీరాజ్ తెలుగులో *సలార్* సినిమాతో ఇక్కడి ప్రేక్షకులకు మరింత




దగ్గరయ్యాడు. ఈయన మలయాళంలో *లూసిఫర్* (తెలుగులో చిరంజీవి *గాడ్ ఫాదర్*గా రీమేక్ చేశారు) చిత్రంతో దర్శకుడిగా మారారు. మోహన్‌లాల్ హీరోగా ఆయన తెరకెక్కించిన *లూసిఫర్* మలయాళ సినీ చరిత్ర లోనే అప్పట్లో అతిపెద్ద విజయంగా నిలిచింది. ఆ తర్వాత *బ్రో డాడీ* అనే హిట్ చిత్రాన్ని కూడా డైరెక్ట్ చేశారు. *లూసిఫర్*కు సీక్వెల్‌గా *ఎంపూరాన్* అనే చిత్రానికి కూడా ఆయనే దర్శకత్వం వహించి, అందులో కీలకపాత్ర కూడా పోషించాడు.

అర్జున్ సర్జా సంగతి అందరికీ తెలిసిందే. ఒకప్పుడు యాక్షన్ హీరో ఇమేజ్‌తో ఓ వెలుగు వెలిగిన ఈ నటుడు, హీరోగా పీక్‌లో ఉన్న టైమ్‌లోనే మెగా ఫోన్ పట్టారు. ఎన్నో చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇప్పటికీ నటుడిగా కొనసాగుతూనే దర్శకత్వం కూడా వహిస్తున్నారు. తాజాగా కూతురు లీడ్ రోల్‌గా *సీతా పయనం* అనే సినిమాకు దర్శకత్వం వహించారు. గతంలో ఆయన హీరోగా నటించి, డైరక్షన్ చేసిన *జై హింద్* అనే సినిమా పెద్ద విజయం సాధించింది. ఇలా చెప్పుకుంటూపోతే హీరోలుగా ఉంటూనే, దర్శకత్వంలో రాణించిన నటులు చాలామంది ఉన్నారు. ❀

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

## TANA Member Benefits







### Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

### Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

### Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

### Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt